



# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

ఆదివారం 9 ఆగస్టు 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 15 | సంచిక :85 | పేజీలు : 8

## సాగునీటి నిర్వహణ
# డిజిటలైజేషన్

- దిశగా ప్రభుత్వం అడుగులు
- 'స్టేట్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్' ఏర్పాటుకు నిర్ణయం
- వరదలు, కరవు పరిస్థితులను ముందుగానే అంచనా
- ఒకే వేదికపైకి ప్రాజెక్టుల నిర్వహణ, చెరువుల పర్యవేక్షణ
- సాగునీటి పంపిణీ, జలాశయాల నిర్వహణ, వరద నియంత్రణ
- ప్రవాహం రియల్ టైమ్‌లో పర్యవేక్షణ



హైదరాబాద్

సాగునీటి రంగాన్ని పూర్తిగా డేటా, సాంకేతిక ఆధారిత వ్యవస్థగా మార్చి జలవనరుల నిర్వహణ మరింత సులభం చేసేందుకు నీటిపారుదలశాఖ సన్నద్ధమవుతోంది. వరదల నుంచి కరవు వరకు చెరువులు మొదలు భారీ ఎత్తిపోతల పథకాల వరకు నీటినిర్వహణలో సమర్థత పెంచేలా డిజిటల్ విధానం రూపొందించనుంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డబ్ల్యూ-అమృతం పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రతిపాదనలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సాగునీటి నిర్వహణను పూర్తిగా డిజిటలైజేషన్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం - మిగతా3లో



## సరిహద్దులకు 1 కి.మీ పరిధిలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయొద్దు

- కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ
- ఎల్ఓసీ, ఎల్ఏసీ, అంతర్జాతీయ సరిహద్దులకు 1 కి.మీ. వరకు కొత్త ప్రాజెక్టులకు అనుమతి లేదు
- 50 కి.మీ. పరిధిని సున్నిత ప్రాంతంగా ప్రకటించిన కేంద్రం
- 50 కి.మీ.లోపు ప్రాజెక్టులకు హోంశాఖ అనుమతి తప్పనిసరి!

## ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో
# వసూళ్ల దందా!

- ఇదేంటని అడిగితే అడ్మిషన్ కావాలా వద్దా అంటూ ప్రశ్నలు
- ఎన్‌బీఏ పేరుతో రూ.22 వేల వసూలు
- ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల దోపిడీ
- అక్రిడిటేషన్ గుర్తింపు లభిస్తే కొత్త కోర్సులకు నాణ్యమైన ముద్ర పడినట్లే
- ఖర్చులుంటాయిగా అంటూ అధికారుల సమాధానాలు



హైదరాబాద్

ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేరుతున్న విద్యార్థుల నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ పేరుతో కొన్ని ప్రైవేటు కాలేజీలు రూ.22 వేలు చొప్పున వసూలు చేస్తున్నాయి. మంచి బ్రాంచిల్లో సీటొచ్చింది కదా! సర్లే ఇచ్చేద్దాం అనుకుని విద్యార్థుల తల్లిదండ్రులు అదనంగా చెల్లిస్తున్నారు. మేడ్చల్‌కు సమీపంలోని ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాల రూ.60 లక్షల అదనంగా వసూలు చేసుకుంది. ఈ వసూళ్లపై జేఎన్‌టీయూ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు లభిస్తే కొత్త కోర్సులకు నాణ్యమైన ముద్ర పడినట్లే. ఫీజులు పెంచుకునేందుకు కూడా - మిగతా3లో



## మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు?

- రాహుల్, రిజిజు మధ్య మాటల యుద్ధం
- మహిళా రిజర్వేషన్ చట్టం అమలుపై కేంద్రాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ
- డీలిమిటేషన్ ప్రక్రియతో రిజర్వేషన్లను ఎందుకు ముడిపెడుతున్నారని ప్రశ్న

## కేసీఆర్ నాయకత్వంలో
# మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం

- కాంగ్రెస్ నేతలు చేస్తామన్న వరుణయాగాలపై స్పందించిన కేటీఆర్
- దైవకృపకు మానవ ప్రయత్నం కూడా ఉండాలి
- హిల్ట్ పాలసీలో డబ్బులు చెల్లిస్తే నష్టపోతారు
- మీడియాతో కేటీఆర్ ఇష్టాగోష్టి
- 'కేసీఆర్ చేసినన్ని యాగాలు మరెవరూ చేయలేదు'


హైదరాబాద్

హైదరాబాద్‌లో ఇండస్ట్రియల్ ఏరియాల్లోని భూములను మల్టీ పర్పస్ జోన్లుగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ (హిల్ట్) పాలసీ మీద సెప్టెంబర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. 10 వేల ఎకరాల భూమిని ఎవరికో ధారాధత్తం చేసే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ విధానంపై - మిగతా3లో



## 'వికసిత్ భారత్' సాకారంలో యువతదే కీలక పాత్ర

- సవాళ్లే అవకాశాలుగా మారుతాయి
- నేర్చుకునే వాడు గెలుస్తాడు
- ఐఐటీ దిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాని మోదీ
- ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రతిష్ఠాత్మక పురస్కారాల ప్రదానం
- స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది





## చైనా మ్యాప్ వార్‌కు భారత్ గట్టి కౌంటర్

- అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు
- అరుణాచల్ ప్రదేశ్‌లో 27 ప్రాంతాలకు అధికారిక పేర్లు ఖరారు
- సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో పేర్లను చేర్చిన కేంద్ర ప్రభుత్వం

## తెలంగాణ ప్రజలకు
# ట్రిపుల్ బొనాంజా

- ప్రభుత్వం నుంచి మూడు శుభవార్తలు
- ఆగస్టు 15న ఒకేసారి మూడు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది
- ఈ మేరకు సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు
- ఇప్పటికే ప్రభుత్వం కార్యక్రమాల ప్రారంభానికి అన్నీ సిద్ధం చేసింది
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీటిని ప్రారంభించనున్నారు




హైదరాబాద్

తెలంగాణలోని ప్రజలకు గుడ్ న్యూస్. రేవంత్ సర్కార్ ఆగస్టు 15న ట్రిపుల్ బొనాంజా అందించనుంది. ఒకేసారి ప్రజలకు ప్రయోజనం చేకూర్చే మూడు కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనుంది. కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు, కొత్త పింఛన్ల పంపిణీతో పాటు గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ చట్టాన్ని అమల్లోకి తీసుకురానుంది. ఈ మూడు కీలక కార్యక్రమాలను ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రారంభించనుంది. వీటి వల్ల రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజలు లబ్ది పొందనున్నారు. సీఎం రేవంత్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. వీటి వివరాలు ఇప్పుడు చూద్దాం. తెలంగాణలోని రేషన్‌కార్డుదారులందరికీ కొత్త స్మార్ట్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేయనుంది. హైదరాబాద్‌లో - మిగతా3లో


## దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేసిందేం లేదు



- నీతులు మాత్రమే చెబుతుంటారు
- స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించింది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు స్వాతంత్ర్య పోరాటంలో ఎలాంటి భాగస్వామ్యం లేదు
- రాహుల్ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని ప్రశంస

# ‘వికసిత్ భారత్’ సాకారంలో యువతదే కీలక పాత్ర

ప్రపంచం, సాంకేతికత వేగంగా మారుతున్నాయని, ఎవరైతే నిరంతరం నేర్చుకుంటారో వారే విజయం సాధిస్తారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. యువత నిత్య విద్యార్థుల్లాగా ఉంటూ, ఏదో ఒకటి తెలుసుకోవాలనే ఉత్సుకతను ఎల్లప్పుడూ సజీవంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. సవాళ్లను ఎదుర్కొనే ధైర్యం ఉన్నవారికి, అవే అవకాశాలుగా మారుతాయని పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోందని, యువత కోసం కొత్త రంగాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. దిల్లీ ఐఐటీ 57వ స్నాతకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ యువతను ఉద్దేశించి మాట్లాడారు. ఐఐటీ దిల్లీలో ప్రారంభించిన కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాలకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడు సెమీకండక్టర్ల రంగంలో భారత్ సత్తాను కొందరు శంకించారని, అయితే ఇప్పుడు తొలి సెమీకండక్టర్ యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభమైందని గుర్తుచేశారు. “ఈరోజు ప్రపంచం అత్యంత వేగంగా మారుతున్న తరుణంలో మీరు ఈ ఇన్‌స్టిట్యూట్ నుంచి బయటకు అడుగుపెడుతున్నారు. నేడు ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు చాలా వేగంగా మారుతున్నాయి. గ్లోబల్ పవర్ బ్యాలెన్స్ కూడా అనుక్షణం మారుతోంది. దీని వెనుక ఉన్న అతిపెద్ద శక్తి టెక్నాలజీ వేగం. రానున్న 20 నుంచి 30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉంటుందని ఈరోజు ఎవరూ కచ్చితంగా చెప్పలేరు. కానీ , మార్పుల పర్వం వచ్చినప్పుడల్లా సవాళ్లు కూడా వస్తుంటాయి. అలాగే కొత్త అవకాశాలు కూడా పుట్టుకొస్తాయి. ప్రపంచం మారుతుంది, టెక్నాలజీ మారుతుంది, పరిశ్రమలు మారుతాయి, వృత్తులు కూడా మారుతాయి. కానీ వీటన్నింటి మధ్య నా మాట ఒకటి గుర్తుంచుకోండి. ఎవరైతే నిత్య విద్యార్థిగా ఉంటారో వారే గెలుస్తారు. జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండి,



వికసిత్ భారత్ కోసం విద్యార్థులు తమవంతు పాత్ర పోషించాలి. కొత్త సవాళ్లకు కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యం ఎవరికైతే ఉంటుందో, ఆ సవాళ్లే వారికి అవకాశాలుగా మారుతాయి.”

**‘వికసిత్ భారత్’ సాకారంలో యువతదే కీలక పాత్ర**

‘వికసిత్ భారత్’ సాకారం చేయడంలో ?యువత తీసుకునే నిర్ణయాలే కీలక పాత్ర పోషిస్తాయని మోదీ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా పురోగమిస్తున్నందున ప్రపంచ వ్యూహాత్మక సమీకరణాలు, అధికార సమతుల్యత నిరంతరం మారుతున్నాయని తెలిపారు. వికసిత్? భారత్ లక్ష్యాన్ని సాధించడానికి ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక స్వావలంబన అవసరమని పిలుపునిచ్చారు. ప్రతి తరానికి కొన్ని సవాళ్లు, జాతీయ బాధ్యతలు ఉంటాయని, విద్యార్థులు తమ జీవితంలో రానున్న 35 ఏళ్లలో తీసుకునే నిర్ణయాలు ‘వికసిత్ భారత్’ ప్రయాణాన్ని ప్రభావితం చేస్తాయని తెలిపారు. యువ శక్తి తీసుకునే ప్రతి నిర్ణయం దేశానికి ఎలా ఉపయోగపడుతుంది, దేశ అవసరాలను ఎలా తీరుస్తుందనే కోణంలో ఉండాలని సూచించారు.

**స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది**

ప్రతి రంగంలో స్వావలంబన అనేది వికసిత్ భారత్ అభివృద్ధికి పునాది అని మోదీ పేర్కొన్నారు. దేశంలో ‘చిప్ నుంచి షిప్’ వరకు ప్రతిదీ మన యువత చేతుల మీదుగానే తయారవుతుందని ఆయన నొక్కి చెప్పారు. డ్రోన్ వంటి సాంకేతిక రంగాల్లో యువత కొత్త అవకాశాలను సృష్టిస్తోందని తెలిపారు. వాటి సహాయంతో వ్యవసాయం, మందుల సరఫరా, దేశ రక్షణ, భద్రతలో సహాయపడుతున్నాయని చెప్పారు. యువ శక్తి ఆవిష్కరణల కోసం ఏఐ, డేటా కేంద్రాలు ఎదురుచూస్తున్నాయని, భారత్ సరికొత్త పరిశోధనలు కోరుకుంటోందని అన్నారు. అలాగే, అకాడమిక్ మౌలిక సదుపాయాలు మరింతగా పెంచామని, పరిశోధనల రంగానికి రూ.లక్ష కోట్ల నిధులు కేటాయించామని స్పష్టం చేశారు. కాగా, ఈ స్నాతకోత్సవంలో 587 మంది ౹ాఎణ స్కాలర్లతో సహా మొత్తం 3వేల మందికి పైగా విద్యార్థులు తమ పట్టాలను అందుకున్నారు. విద్యార్థులకు రాష్ట్రపతి స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకం, శంకర్‌దయాళ్ శర్మ స్వర్ణ పతకం, పర్‌ఫెక్ట్ టెన్ స్వర్ణ పతకాలను మోదీ బహూకరించారు.

**‘పరం ప్రజ్ఞ’ను ప్రారంభించిన ప్రధాని**

ఇదిలా ఉండగా, స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా ఐఐటీ దిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రమైన ‘పరం ప్రజ్ఞ’ను మోదీ ప్రారంభించారు. ఇది కృత్రిమ మేధ(ఏఐ) సామర్థ్యాలతో పనిచేసే అత్యంత ఆధునిక హై-పర్‌ఫార్మెన్స్ కంప్యూటింగ్ వ్యవస్థ. ఇది డేటా సైన్స్, అధునాతన కంప్యూటింగ్?, అంతర్విభాగ పరిశోధన రంగాల్లో సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుందని ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది.

# దేశ స్వాతంత్ర్యం కోసం బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ చేసిందేం లేదు

బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ఎలాంటి పాత్ర పోషించలేదని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్ పార్టీయేనని, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కూడా కాంగ్రెస్ నిరంతరం కృషి చేసిందని అన్నారు. ఈ మేరకు ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో ఖర్గే పలు వ్యాఖ్యలు చేశారు

స్వాతంత్ర్యం పోరాటంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు ఎలాంటి సహకారం లేదని ఖర్గే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లిన ఆర్‌ఎస్‌ఎస్ సభ్యుడు ఎవరైనా ఉన్నారా? బీజేపీకి చెందిన వారు ఎవరైనా స్వాతంత్ర్యం ఉద్యమంలో జైలుకు వెళ్లారా? అంటూ ఆయన ప్రశ్నించారు. ఒకవేళ ఎవరైనా జైలుకు వెళ్లినా వారు తొలుత కాంగ్రెస్‌లో ఉండి ఆ తర్వాత అటువైపు వెళ్లిన వారై ఉంటారని వ్యాఖ్యానించారు. బీజేపీ నేతలెవరూ స్వాతంత్ర్యం ఉద్యమంలో పాల్గొన్న దాఖలాలు లేవని ఆరోపించారు.

**‘దేశభక్తిపై మాకు పాఠాలు చెబుతారా?’**

భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం ఉద్యమంలో భాగస్వామ్యం లేకపోయినా బీజేపీ నేతలు కాంగ్రెస్‌కు దేశభక్తిపై పాఠాలు, నీతులు చెబుతుంటారని ఖర్గే విమర్శించారు. అసలైన దేశభక్తులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని అన్నారు. కాంగ్రెస్ ఎవరినీ భయపడదని, ఎవరూ తమను భయపెట్టలేరని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం ఉద్యమంలో కాంగ్రెస్ పోషించిన పాత్రను ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన కోరారు.



**రాహుల్ గాంధీపై ప్రశంసలు**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటున్నారని ఖర్గే ప్రశంసించారు. యువత, రైతులు, విద్యార్థులు, పేదల సమస్యలను రాహుల్ గాంధీ నిరంతరం ప్రస్తావిస్తున్నారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన దేశవ్యాప్తంగా ప్రజలను కలుస్తున్నారని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టారని ఖర్గే గుర్తు చేశారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఆయన ప్రజల్లోకి వెళ్లారని అన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు రాహుల్ నిరంతరం పర్యటిస్తున్నారని చెప్పారు. బీజేపీలో ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకునే నాయకుడు ఎవరైనా ఉన్నారా? అని ఖర్గే ప్రశ్నించారు.

**క్విట్ ఇండియా ఉద్యమంతోనే!**

1942 ఆగస్టు 8వ తేదీన మహాత్మా గాంధీ ప్రారంభించిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని మల్లికార్జున ఖర్గే గుర్తు చేసుకున్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆ రోజు ఎంతో కీలకమైందని చెప్పారు. డూ ఆర్ డై, క్విట్ ఇండియా నినాదాలతో మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేశారని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమంతో దేశ ప్రజల్లో బ్రిటిష్ పాలనపై వ్యతిరేకత మరింత పెరిగిందని అన్నారు. ప్రజలంతా ఒక్కటై స్వాతంత్ర్యం కోసం పోరాడారని చెప్పారు. చివరకు బ్రిటిష్ పాలకులు దేశాన్ని విడిచి వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. అలాంటి చారిత్రక రోజున హల్ద్వానీలో భారీ బహిరంగ సభ జరగడం ఆనందగా ఉందని అన్నారు.

**ఉత్తరాఖండ్ త్యాగాలను కొనియాడిన ఖర్గే**

ఉత్తరాఖండ్?ను దేవభూమిగా పేర్కొన్న మల్లికార్జున ఖర్గే, ఆ ప్రాంతానికి దేశ రక్షణలో కూడా ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. కుమావోం, గర్వాల్ రెజిమెంట్లు దేశవ్యాప్తంగా ఎంతో పేరు పొందాయని చెప్పారు. ఆ ప్రాంతం నుంచి ఎంతోమంది సైనికులు దేశ రక్షణ కోసం సేవలందించారని గుర్తు చేశారు. దేశానికి తొలి పరమ్ వీర్ చక్ర అవార్డు అందుకున్న వీర సైనికుడు కూడా ఆ ప్రాంతం నుంచే వచ్చారని ఖర్గే పేర్కొన్నారు. దేశ రక్షణలో ఉత్తరాఖండ్ ప్రజల పాత్రను ఆయన కొనియాడారు. సరిహద్దుల్లో దేశాన్ని కాపాడుకున్న సైనికులకు ప్రజలంతా గర్వపడాలని అన్నారు.


# సరిహద్దులకు 1కి.మీ పరిధిలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయొద్దు

దేశ సరిహద్దుల వెంబడి పునరుత్పాదక ఇంధన, విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు తలెత్తకుండా సరిహద్దు ప్రాంతాల్లో సోలార్, విండ్, హైబ్రిడ్ ప్రాజెక్టుల ఏర్పాటును నియంత్రించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. అందులో భాగంగా నియంత్రణ రేఖ, వాస్తవాధీన రేఖ, అంతర్జాతీయ సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ పరిధిలో కొత్తగా ఎలాంటి సౌర, పవన, హైబ్రిడ్ పునరుత్పాదక ప్రాజెక్టులను ఏర్పాటు చేయకూడదని శనివారం స్పష్టం చేసింది. సరిహద్దు నుంచి 50 కిలోమీటర్ల పరిధిని సున్నిత ప్రాంతంగా కేంద్ర హోంశాఖ గుర్తించింది. ఆ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న అన్ని సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు కేంద్ర హోంశాఖ నుంచి భద్రతా అనుమతి తప్పనిసరి. అయితే సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ వరకు మాత్రం ఎలాంటి ప్రాజెక్టు కార్యకలాపాలకు అనుమతి ఉండదు. ఒక కిలోమీటర్ నుంచి 50 కిలోమీటర్ల మధ్య ప్రతిపాదించే ప్రాజెక్టుల భద్రతా అనుమతిని కేంద్ర హోంశాఖ కేసుల వారీగా పరిశీలిస్తుంది. అదే విధంగా అంతర్జాతీయ సరిహద్దు నుంచి ఒక కిలోమీటర్ నుంచి 20 కిలోమీటర్ల పరిధిలోని ప్రాజెక్టులకు రక్షణశాఖ నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అవసరం. ఆ అనుమతిని కూడా ప్రాజెక్టు స్వభావం, ప్రాంతం, భద్రతా పరిస్థితులను బట్టి కేసుల వారీగా పరిశీలిస్తారు.

**సరిహద్దు దేశాల సిబ్బందిపై ఆంక్షలు**

ప్రాజెక్టుల నిర్మాణం, అమలు కోసం సరిహద్దు దేశాలకు చెందిన ఇంజినీర్లు, సిబ్బంది, ఉద్యోగులు, కార్మికులను నియమించడంపైనా కేంద్రం ఆంక్షలు విధించింది. ముఖ్యంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, చైనాకు చెందిన వ్యక్తులను కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా ప్రాజెక్టు పనుల్లో నియమించకూడదు. ప్రాజెక్టు అమలు సంస్థకు చెందిన సిబ్బందిని క్షేత్రస్థాయిలోకి పంపించే ముందు వారి వివరాలను ముందస్తుగా ధ్రువీకరించాల్సి ఉంటుంది. అంతర్జాతీయ సరిహద్దు వద్ద విధులు నిర్వహిస్తున్న స్థానిక పోలీసులు, సరిహద్దు భద్రతా దళం ఇచ్చే సూచనలను ప్రాజెక్టు సిబ్బంది తప్పనిసరిగా పాటించాలి. విదేశీ పౌరులు సరిహద్దు ప్రాంతాల్లోకి ప్రవేశించినప్పుడు వారి కదలికలను పర్యవేక్షించాలని మార్గదర్శకాల్లో కేంద్రం పేర్కొంది.

ప్రాజెక్టు నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక పోలీసు ఔట్‌పోస్టును ఏర్పాటు చేయాలని కూడా సూచించింది.



సరిహద్దు ప్రాంతాల్లో ప్రాజెక్టుల కోసం కేటాయించిన భూమిని విదేశీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా బదలాయించకూడదని హోంశాఖ స్పష్టం చేసింది. ఇందుకు కేంద్ర హోంశాఖ భద్రతా అనుమతి కూడా తీసుకోవాలి. ప్రాజెక్టులో విదేశీ పెట్టుబడులు ఉంటే అదనంగా పరిశ్రమల ప్రోత్సాహం, అంతర్గత వాణిజ్య విభాగం కు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానానికి అనుగుణంగా సంబంధిత అనుమతులు పొందాల్సి ఉంటుంది.

**దరఖాస్తు ప్రక్రియలో మార్పులు**

సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న అన్ని సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు సంబంధించిన దరఖాస్తులను కేవలం కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖకే సమర్పించాలి. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయింపునకు ఇచ్చిన సూత్రప్రాయ ఆమోదంతో పాటు ప్రాజెక్టు ప్రాంతానికి సంబంధించిన పూర్తి వివరాలను కూడా దరఖాస్తులో పేర్కొనాలి. కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖ ఈ ప్రతిపాదనలను భద్రతా అనుమతి కోసం హోంశాఖకు, అవసరమైన చీూజ కోసం రక్షణశాఖకు పంపుతుంది. హోంశాఖ భద్రతా అనుమతి, రక్షణశాఖ నుంచి చీూజ వచ్చిన తర్వాతే ప్రాజెక్టుపై తుది నిర్ణయాన్ని ప్రాజెక్టు ప్రతిపాదకులకు తెలియజేస్తారు. సరిహద్దు వెంబడి ప్రాజెక్టు నిర్మాణాలు చాలా దూరం వరకు అంతర్జాతీయ సరిహద్దుకు సమాంతరంగా విస్తరించకుండా భూమి కేటాయింపులు ఉండేలా చూడాలని కొత్త, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వశాఖకు సూచించారు.

**యాంటీ డ్రోన్ వ్యవస్థ తప్పనిసరి**

సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ప్రాజెక్టులు సమగ్ర భద్రతా ఏర్పాట్లు కలిగి ఉండాలి. యాంటీ డ్రోన్ వ్యవస్థ వంటి భద్రతా పరికరాలను ఏర్పాటు చేయాలి. వీటిని కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (జ×ూఫీ) లేదా రాష్ట్ర పోలీసులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ఆ భద్రతా పరికరాల ఏర్పాటు, నిర్వహణకు అయ్యే ఖర్చును మాత్రం ప్రాజెక్టు ప్రతిపాదకులే భరించాలి. అత్యవసర పరిస్థితుల్లో సరిహద్దు భద్రతా దళాలు, సాయుధ బలగాలు ఉపయోగించుకునేలా ప్రాజెక్టు ప్రాంతంలో తగినంత వెడల్పైన రహదారులను ఏర్పాటు చేయాలని కూడా కేంద్రం సూచించింది. సరిహద్దుకు సమీపంలోని సున్నిత ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలను ఆకర్షించే విధంగా వసతి గృహాలు, క్యాంటీన్లు, హౌసింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయకూడదని మార్గదర్శకాలు చెబుతున్నాయి. భద్రతా పరంగా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న సౌకర్యాలను ఈ ప్రాంతంలో అనుమతించకూడదు. హోటళ్లు, వసతి సదుపాయాలు సరిహద్దు నుంచి కనీసం 5 కిలోమీటర్ల దూరంలో ఉండాలి. అయితే క్యాంటీన్లను ప్రాజెక్టు ప్రాంగణంలోనే ఏర్పాటు చేసుకోవచ్చు.

**నిర్మాణాల ఎత్తుపైనా పరిమితి**

సరిహద్దు ప్రాంతాల్లో సివిల్ నిర్మాణాల ఎత్తుపై కూడా కేంద్రం పరిమితులు విధించింది. సరిహద్దు నుంచి 1 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణాల ఎత్తు గరిష్ఠంగా 3 మీటర్లు ఉండాలి. 8 నుంచి 20 కిలోమీటర్ల పరిధిలో 5 మీటర్లకు, 20 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో 15 మీటర్లకు ఎత్తును పరిమితం చేశారు. ప్రాజెక్టుల నిర్వహణ, కార్యకలాపాలకు సంబంధించిన సివిల్ మౌలిక సదుపాయాలకు ఆ నిబంధనలు వర్తిస్తాయి. ఆ కొత్త మార్గదర్శకాలు జారీ చేయడానికి ముందే కేంద్ర హోంశాఖ నుంచి భద్రతా అనుమతి పొందిన ప్రాజెక్టులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని హోంశాఖ స్పష్టం చేసింది. అలాగే రక్షణశాఖ నుంచి ఇప్పటికే చీూజ పొందిన ప్రాజెక్టులకు కూడా కొత్తగా దరఖాస్తు అవసరం లేదు. సరిహద్దు ప్రాంతాల్లో సౌర, పవన, హైబ్రిడ్ ఇంధన ప్రాజెక్టులకు సంబంధించి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తుండటంతో ఆ మార్గదర్శకాలను రూపొందించినట్లు హోంశాఖ తెలిపింది.

## ‘మహిళా రిజర్వేషన్లకు షరతులెందుకు?’

మహిళా రిజర్వేషన్ల అమలుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ఇవ్వాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ఎంపీ రాహుల్ గాంధీ గట్టిగా స్పందించారు. మహిళలకు శాసనసభల్లో రిజర్వేషన్లు కల్పించే 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలును లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అయిన డీలిమిటేషన్‌తో ఎందుకు ముడిపెడుతున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఈ విషయం తనకు మరింత బాగా తెలిసి ఉండాలని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. 2023లో పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టానికి కాంగ్రెస్ పూర్తి మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించే సమయంలో కాంగ్రెస్ తన వైఖరిని స్పష్టంగా వెల్లడించిందన్నారు. అయితే చట్టం ఆమోదమై దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు దాని అమలును డీలిమిటేషన్‌తో అనవసరంగా ముడిపెట్టాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. 2023 నాటి చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

**అసలేం జరిగిదంటే?**

మహిళా శక్తి గురించి రాహుల్ గాంధీ మాట్లాడిన వీడియోను కాంగ్రెస్? ఎక్స్?లో విడుదల చేసింది. అందులో భారత మహిళల శక్తి బందీగా ఉండిపోయిందని, రాజకీయాలు, వ్యాపారాల్లోనే కాదు, సొంతింట్లో కూడా తమను తాము వ్యక్తపరచుకునే అవకాశం దొరకట్లేదని అన్నారు. కనీసం ఊహించుకునే స్వేచ్ఛ లేదని, వీధుల్లో సౌకర్యవంతంగా నడవలేకపోతున్నారని పేర్కొన్నారు. మహిళలు తమను తాము వ్యక్తపరచుకోలేని ఏ దేశమూ విజయం సాధించలేదని భావిస్తున్నట్లు చెప్పారు. మహిళల భాగస్వామ్యం లేకపోతే, వారి గళం వినిపించే అవకాశం రాకపోతే, మన దేశం అసంపూర్ణంగా, కుంటుపడిన స్థితిలోనే ఉంటుందని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చేయడమే తాను చేసే రాజకీయాల్లో కీలకమైన అంశమని అన్నారు.

**రాహుల్ ఆలోచనా విధానంలో మార్పు : కిరణ్ రిజిజు**

దీనిపై కిరణ్ రిజిజు స్పందిస్తూ కాంగ్రెస్?పై విమర్శలు చేశారు. మహిళల విషయంలో రాహుల్ గాంధీ ఆలోచనా విధానంలో మార్పు కనిపిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ షరతులు లేని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాఖ్యలకే రాహుల్ గాంధీ తాజాగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ఇప్పటికే బిల్లుకు మద్దతు తెలిపిందని, కొత్తగా మద్దతు ప్రకటించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బదులుగా ఆమోదించిన చట్టాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు.

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్**

2023లో తీసుకొచ్చిన నారీ శక్తి వందన్ అధినియమ్ ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదన ఉంది. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఈ చట్టం పార్లమెంటులోని రెండు సభల్లోనూ ఆమోదం పొందింది. అయితే దాని అమలుకు సంబంధించిన తదుపరి ప్రక్రియ ముందుకు సాగలేదు. రాజ్యాంగ సవరణకు సంబంధించిన 131వ సవరణ బిల్లు లోక్‌సభలో అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేక ఏప్రిల్ 17న విగిపోయింది. మహిళా రిజర్వేషన్ల అమలును డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత చేపట్టాలన్న నిబంధనపై కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన రెండింటినీ ఒకదానితో ఒకటి అనుసంధానం చేయకూడదన్నది విపక్షాల ప్రధాన డిమాండ్. లోక్‌సభలో రాష్ట్రాల వారీగా స్థానాల సంఖ్యను పునఃపరిశీలించే డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందన్న వాదనలతో ఈ అంశంపై రాజకీయ చర్చ కొనసాగుతోంది.

## చైనా మ్యాప్ వార్‌కు భారత్ గట్టి కౌంటర్..

అరుణాచల్ ప్రదేశ్ విషయంలో చైనా దూకుడుకు కళ్లెం వేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 27 వ్యూహాత్మక ప్రాంతాలకు అధికారికంగా పేర్లను ఖరారు చేసింది. ఈ పేర్లను సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో చేర్చనున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ జాబితాలో అప్పర్ సుబన్‌సిరి జిల్లాలోని లాంగ్జు, మాజా, బిసా వంటి కీలక సరిహద్దు గ్రామాలు ఉన్నాయి. వీటితో పాటు, జో లా, రిజా లా, పుకుర్ లా, థాగ్ లా అనే నాలుగు పర్వత కనుమలు, ఎత్తైన సంభో సరోవర్ సరస్సు, షేర్-ఎ-థాపా స్మారక చిహ్నం వంటి ప్రదేశాలు కూడా ఉన్నాయి. అంజావ్, చాంగ్‌లాంగ్, వెస్ట్ కామెంగ్, లోహిత్, తవాంగ్ జిల్లాల్లోని పలు ప్రాంతాలకు కూడా పేర్లను స్థిరీకరించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రాంతాలకు చైనా పదేపదే కొత్త పేర్లు పెడుతూ వివాదం సృష్టిస్తున్న నేపథ్యంలో, భారత్ ఈ చర్యలు చేపట్టింది. ఈ ప్రాంతాలపై స్పష్టత ఇవ్వడం, ప్రజలకు అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. ఈ ప్రదేశాల్లో చాలా వరకు ఇప్పటికే భారత సైనిక మ్యాపుల్లో ఉన్నాయని, ఇప్పుడు సర్వే ఆఫ్ ఇండియా మ్యాపుల్లో చేర్చడం ద్వారా ప్రాదేశిక సరిహద్దులపై ఎలాంటి అస్పష్టత లేకుండా పోతుందని అధికారులు వివరించారు. 1959 నాటి లాంగ్జు ఘటన, 1962 యుద్ధంతో సంబంధం ఉన్న చారిత్రక ప్రదేశాలు కూడా ఈ జాబితాలో ఉండటం గమనార్హం. పేర్లు మార్చినంత మాత్రాన అరుణాచల్ ప్రదేశ్ తమ అంతర్భాగమన్న వాస్తవం మారదని భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూనే ఉంది. ఈ తాజా నిర్ణయంతో తన ప్రాదేశిక సమగ్రత విషయంలో భారత్ ఎంత దృఢంగా ఉందో మరోసారి స్పష్టమైంది.

## ఒక సగం అక్కడ, మరో సగం ఇక్కడ

## రెండు జిల్లాల బార్డర్‌లో ప్రైమరీ స్కూల్

ఆ స్కూల్ రెండు జిల్లాల సరిహద్దులో ఉంది. పాఠశాలలో కొంత భాగం ఒక జిల్లాలో, ఇంకొక భాగం మరో జిల్లాలో ఉంది. అలాగే ఆ పాఠశాలను నిర్వహిస్తున్న జిల్లాలోని విద్యార్థులు ఆ స్కూల్‌లో చదవట్లేదు. పొరుగు జిల్లా స్టూడెంట్స్ అందులో విద్యనభ్యసిస్తున్నారు. ఇంతకీ ఆ స్కూల్ పేరేంటి? అది ఎక్కడుంది? ఏయే జిల్లాల బార్డర్‌లో ఉంది? తదితర విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. బిహార్‌లోని పట్నా, నలంద జిల్లాల సరిహద్దులోని దక్షిణ్‌పుర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉంది. పరిపాలనాపరంగా ఆ పాఠశాల పట్నా జిల్లాలోని బెల్చి-కొరారి పంచాయతీ పరిధిలోకి వస్తుంది. అయితే ఆసక్తికరమైన విషయమేమిటంటే ఇక్కడ చదువుతున్న విద్యార్థులందరూ నలంద జిల్లాలోని హర్నౌట్ ప్రాంతానికి చెందినవారు. దక్షిణ్‌పుర్ గ్రామంలోని ఈ ప్రాథమిక పాఠశాల తూర్పు భాగం పట్నా జిల్లాలో ఉండగా, పశ్చిమ భాగం నలంద జిల్లా పరిధిలోకి వస్తుంది. దశాబ్దాల క్రితం ఏర్పాటైన ఈ స్కూల్‌ను పట్నా జిల్లా యంత్రాంగమే నిర్వహిస్తోంది. ఈ విచిత్రమైన సరిహద్దు విభజన వల్ల విద్యార్థులు, గ్రామస్థులు, స్కూల్ టీచర్స్ గందరగోళానికి గురవుతున్నారు. దక్షిణ్‌పుర్ ప్రాథమిక పాఠశాలలో మొత్తం 52 మంది పిల్లలు చదువుతున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అంజలి కుమారి తెలిపారు. రోజువారీ హాజరు సగటున 40-43 మంది వరకు ఉంటుందని పేర్కొన్నారు. తాము పట్నా జిల్లాలో ఉద్యోగం పొందామని చెప్పారు. అయితే తమ స్కూల్‌లో చదివే విద్యార్థుల ఆధార్ కార్డులలో వారి చిరునామాలో జిల్లా పేరు నలంద అని ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులందరూ నలంద జిల్లా నుంచి తమ స్కూల్‌కు చదువుకోవడానికి వస్తారని వెల్లడించారు. రెండు జిల్లాల బార్డర్‌లో ఉన్న ఈ గ్రామంలో సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నాయని అన్నారు. అయితే గ్రామస్థులు, విద్యార్థులు సరైన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. “విద్యార్థులు స్కూల్‌కు రావడానికి సరైన రహదారి లేదు. వర్షాకాలంలో మట్టి రోడ్డు బురదమయమవుతోంది. అంతేకాకుండా గ్రామస్థుల్లో అవగాహన లోపం వల్ల దారి వెంబడి చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇంట్లో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వారు రోడ్డు పక్కనే బహిరంగంగా మలవిసర్జన చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాతో పాటు మరో టీచర్ ఈ స్కూల్‌లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం రోడ్డును వేయాలి. అలాగే స్కూల్‌లో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలి” అని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అంజలి కుమారి విజ్ఞప్తి చేశారు.

# మేనమామ" బంధం కాదు... సనాతన కుటుంబ వ్యవస్థకు భరోసా

**ఆడబిడ్డకు పుట్టింటి ప్రేమ, కుటుంబ బాధ్యత, శాశ్వత అనుబంధానికి ప్రతీకగా నిలిచిన భారతీయ సనాతన కుటుంబ వ్యవస్థను భావితరాలకు అందిద్దాం**

**జగిత్యాల, ఆగస్టు08, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** భారతీయ సనాతన ధర్మంలో కుటుంబం అనేది కేవలం రక్త సంబంధాల సమాహారం కాదు. అది ప్రేమ, బాధ్యత, పరస్పర విశ్వాసం, ఆత్మీయత, సంస్కారం, విలువలతో నిర్మితమైన ఒక గొప్ప సామాజిక వ్యవస్థ. ఈ వ్యవస్థలో ప్రతి బంధానికి ఒక ప్రత్యేక స్థానం, ఒక సామాజిక బాధ్యత, ఒక ధార్మిక పరమార్థం ఉంది. అలాంటి అత్యంత గౌరవనీయమైన బంధాలలో "మేనమామ" స్థానం విశిష్టమైనది.మన పెద్దలు మేనమామను ఒక వ్యక్తిగా మాత్రమే చూడలేదు. ఆడబిడ్డ జీవితానికి పుట్టింటి నుంచి ఎల్లప్పుడూ అండగా నిలిచే బాధ్యతాయుతమైన వ్యవస్థగా భావించారు. కుటుంబ వ్యవస్థలో ఎలాంటి కష్టకాలం వచ్చినా, పుట్టింటి ప్రేమ ఎప్పటికీ తగ్గిపోకూడదనే గొప్ప దూరదృష్టితో ఈ సంప్రదాయాన్ని నిర్మించారు.తల్లి తర్వాత తల్లి ఇంటి భరోసావివాహానంతరం కుమార్తె కొత్త ఇంటికి వెళ్లినా, ఆమెకు పుట్టింటి అనుబంధం ఎప్పటికీ తెగిపోకూడదనే సందేశాన్ని మన సంస్కృతి ప్రతి ఆచారంలో నాటింది. ఆ అనుబంధానికి ప్రతీకగా అనేక ప్రాంతీయ సంప్రదాయాల్లో మేనమామకు ప్రత్యేక గౌరవం లభించింది. గతంలో సామాజిక భద్రతా వ్యవస్థలు లేని రోజుల్లో కుటుంబ సభ్యులే ఒకరికొకరు భరోసాగా నిలిచేవారు. అలాంటి సందర్భాల్లో తల్లి కుటుంబం నుంచి మేనమామ పిల్లలకు మానసిక, సామాజిక, కుటుంబ పరమైన అండగా నిలవాలని పెద్దలు భావించారు. అందుకే "తల్లి తర్వాత తల్లి ఇంటి ప్రేమ" అనే భావన తరతరాలుగా కొనసాగింది.జీవితంలోని ప్రతి శుభారంభానికి పుట్టింటి సాక్ష్యం భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో నామకరణం, అక్షరాభ్యాసం, వివాహం వంటి శుభకార్యాల్లో మేనమామకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ప్రాంతాలను బట్టి ఆచారాలు మారినా, వాటి వెనుక ఉన్న ఉద్దేశ్యం మాత్రం ఒకటే---పుట్టింటి ఆశీస్సులు లేకుండా శుభకార్యాలు అసంపూర్ణం కాకూడదు.ఇది ఒక కుటుంబం మరో కుటుంబాన్ని గౌరవించే సంస్కృతికి నిదర్శనం. శుభకార్యాల ద్వారా రెండు కుటుంబాల మధ్య అనుబంధం మరింత బలపడాలనే సనాతన ధర్మ సందేశం ఇందులో దాగి ఉంది.సారె, పసుపు--కుంకుమ వెనుక ఉన్న మానవీయఎ విలువలు పుట్టింటి నుంచి వచ్చే సారె, పసుపు, కుంకుమ కేవలం వస్తువులు కావు. అవి ఒక కుమార్తెకు పుట్టింటి ప్రేమను గుర్తు చేసే ఆత్మీయతకు చిహ్నాలు. "నీవు ఎక్కడ ఉన్నా ఈ ఇల్లు నీదే" అనే నమ్మకాన్ని అందించే కుటుంబ సందేశం. ఈ సంప్రదాయాలు ఆడబిడ్డకు గౌరవం, ఆత్మవిశ్వాసం, భావోద్వేగ భద్రతను కల్పించే సామాజిక వ్యవస్థగా మన పెద్దలు రూపొందించారు. జీవితాంతం కొనసాగే పుట్టింటి అనుబంధంకొన్ని ప్రాంతీయ సంప్రదాయాల్లో వివాహిత మహిళ మరణించినప్పుడు పుట్టింటి నుంచి వస్త్రం సమర్పించే ఆచారం కనిపిస్తుంది. ఇటువంటి ఆచారాలు ప్రాంతాలను బట్టి మారవచ్చు. అయితే వాటి వెనుక ఉన్న భావం మాత్రం ఒకటే---కుమార్తె జీవితాంతం పుట్టింటి ప్రేమకు అర్హురాలే అనే సందేశం.ఇది బంధుత్వానికి ఇచ్చిన అత్యున్నత గౌరవానికి ప్రతీకగా భావించబడుతుంది. నేటి సమాజానికి అవసరమైన సందేశంసాంకేతిక అభివృద్ధి, నగరీకరణ, ఉమ్మడి కుటుంబాల తగ్గుదల కారణంగా కుటుంబ బంధాలు క్రమంగా దూరమవుతున్నాయి. పిల్లలకు బంధుత్వాల విలువ తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇలాంటి సమయంలో సనాతన కుటుంబ వ్యవస్థలోని మానవీయ విలువలను మళ్లీ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మేనమామ మాత్రమే కాదు, తాత, అమ్మమ్మ, నానమ్మ, పిన్ని, బాబాయి, అత్త, మామ---ప్రతి బంధం కుటుంబానికి ఒక బలమైన స్తంభం.సంప్రదాయాలనుకాపాడుకుందాం... విలువలను భావితరాలకు అందిద్దాం సనాతన ధర్మం మనకు నేర్పింది కేవలం ఆచారాలను కాదు; బాధ్యతను, ప్రేమను, పరస్పర గౌరవాన్ని, కుటుంబ ఐక్యతను. కాలానికి



అనుగుణంగా ఆచారాలు మారినా, వాటి వెనుక ఉన్న విలువలు శాశ్వతమైనవి.మన పిల్లలకు ఆస్తి మాత్రమే కాదు, బంధాల విలువను కూడా వారసత్వంగా అందిద్దాం. కుటుంబాలను కలిపి ఉంచే ఈ సాంస్కృతిక సంపదను పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత.మేనమామ అనేది ఒక బంధుత్వ పదం కాదు... అది బాధ్యతకు ప్రతిరూపం. అది పుట్టింటి ప్రేమకు చిరునామా.అది ఆడబిడ్డకు ఆత్మవిశ్వాసం.అది కుటుంబ ఐక్యతకు శాశ్వత చిహ్నం.సనాతన భారతీయ కుటుంబ వ్యవస్థలో నిక్షిప్తమైన ఈ విలువలను భావితరాలకు అందించడం ద్వారా కుటుంబ బంధాలు బలపడతాయి, సమాజం మరింత సుస్థిరంగా నిలుస్తుంది. సి. హెచ్. కాశీ విశ్వనాథ్ మేనేజింగ్ డైరెక్టర్ వేణు ఫీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఐపీజీఏ -- తెలంగాణ రాష్ట్ర శాఖ

## జగిత్యాల పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కావేరి హాస్పిటల్ మరియు పార్థ హాస్పిటల్

**నందు లయన్ డాక్టర్స్ మోర రోజా మరియు అంకం అరుణ గార్లు తల్లి ముద్రుపాల యొక్క విశిష్టతను తెలుపుతూ పిల్లలకు తల్లిపాలు పట్టే విధానము మరియు**







**జగిత్యాల జిల్లా ఆగస్టు 8 అక్షర రేఖ న్యూస్** "తల్లిపాలు -- శిశువుకు తొలి టీకా, సంపూర్ణ పోషకాహారం." తల్లిపాలు ప్రతి శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరం. పుట్టిన వెంటనే మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. పుట్టిన తొలి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడు. తల్లిపాల ప్రయోజనాలు: శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందుతుంది. రోగనిరోధక శక్తి పెరిగి అనేక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుంది. తల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. తల్లి--బిడ్డ మధ్య ప్రేమ, అనుబంధాన్ని మరింత బలపరుస్తుంది. ప్రతి తల్లి సంకల్పం -- ప్రతి బిడ్డకు తల్లిపాలు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలే మొదటి అడుగు అని తెలుపుచూ చంటి బిడ్డ తల్లులకు పాలు మరియు కోడిగుడ్లు పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమానికి డాక్టర్ అంకం లక్ష్మణ్ మరియు డాక్టర్ మోర సుమన్ లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ తాటిపాముల వినోద్ కుమార్ అధ్యక్షులు గుండేటి గంగాధర్ ప్రధాన కార్యదర్శి ఆడువాల జ్యోతి డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ వద్లగట్ల శంకర్ పాల్గొన్నారు

## ఘనంగా మద్దెల నాగమణి జన్మదిన వేడుకలు



**వరంగల్ జిల్లా బ్యూరో ఆగస్ట్ 08 అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దెల నాగమణి జన్మదిన వేడుకలను ఏటూరునాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మద్దెల నాగమణి ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని నాయకులు ఆకాంక్షించారు. మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంలో ఆమె చేస్తున్న కృషిని నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహిళా సమస్యల పరిష్కారం కోసం మద్దెల నాగమణి నిరంతరం కృషి చేస్తున్నారని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మహిళలను సంఘటితం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, మేడారం డైరెక్టర్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గికూరు భాగ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాయం అనిత, ఏంపెల్లి రమాదేవి, మంజుల తదితర కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మన్సూరాబాద్‌లో వైభవంగా కాటమయ్య బోనాలు



**ఎల్బీనగర్ ఆగస్టు 8** మన్సూరాబాద్: డివిజన్ పరిధిలోని ప్రెస్‌కాలనీలో శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో కాటమయ్య బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన్సూరాబాద్ గౌడ కులస్తులు చౌరస్తా నుంచి ఆలయం వరకు డప్పు చప్పుళ్లు, ఆటపాటల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి కాటమయ్యకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాతూరి శ్రీధర్‌గౌడ్, మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పాతూరి చంద్రుడుగౌడ్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి, చెరుకు సంగీత, ప్రశాంత్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకల మల్లేష్ గౌడ్ బొంగు రఘు గౌడ్ నాగేశ్వర్‌రావుగౌడ్, రాజేందర్‌గౌడ్, రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జయరాజ్‌గౌడ్, వెంకట్‌స్వామిగౌడ్, కృష్ణగౌడ్, అమర్‌గౌడ్, నర్సింహాగౌడ్, నరేష్‌గౌడ్, జగదీష్‌గౌడ్, సాయిదాస్‌గౌడ్, రాకేష్‌గౌడ్, కిరణ్‌గౌడ్, నాగరాజ్‌గౌడ్, సునీల్‌గౌడ్, త్రిలోక్‌గౌడ్ నవనీత్ తదితరులు, గౌడ సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


## అయ్యప్ప స్వామి ఆలయ స్లాబ్ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు

**మంత్రి సీతక్క చొరవతో డి**
**కలెక్టర్ ఫండ్ ద్వారా నిధుల మంజూరు**



**వరంగల్ జిల్లా బ్యూరో ఆగస్ట్ 08 అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ఆలయ మందిరం స్లాబ్ నిర్మాణ పనుల కోసం కలెక్టర్ ఫండ్ ద్వారా రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. నిధులు మంజూరు కావడంతో ఆలయ స్లాబ్ నిర్మాణ పనులకు మార్గం సుగమమైంది. భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు ఈ నిధులు ఉపయోగపడనున్నాయి. స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యప్ప స్వామి ఆలయ స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆలయాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. మంత్రి సీతక్క చొరవతో ఏటూరునాగారం ప్రాంతంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూరుతున్నాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడంపై అయ్యప్ప స్వామి భక్తులు, స్థానిక ప్రజలు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ తాజ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్, పొలబోయిన గోపాల్, వార్డు మెంబర్ నగవత్ కిరణ్, గంపల శివకుమార్.ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు10న జరిగే జైలు భరో ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి (ఐఎఫ్టియు) ఖమ్మం జిల్లా నాయకులు గుగులోత్ పటేల్ పిలుపు



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 8** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10 న జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జిల్లా నాయకులు గుగులోత్ పటేల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పటేల్ మాట్లాడుతూ అమెరికాతో భారత ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందం కారణంగా దేశ వ్యవసాయ పాడి ఆక్వా రంగాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతాయని అన్నారు దేశవ్యాప్తంగా రైతాంగం కౌలు రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు రైతులు పండించే అన్ని పంటలకు ఉత్పత్తి ఖర్చులపై 50% కలిపి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు కవులు రైతులకు గుర్తింపు కార్డులు పంట రుణాలు ఇవ్వాలని కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఉపాధి హామీ పనులు 200 రోజులకు పెంచాలని రోజుకు 700 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న. 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందని అంతేకాకుండా దేశ ప్రజల ఆస్తులు అయిన రైల్వే విమానాశ్రయాలు ఓడరేవులు రోడ్లు ఎల్ఐసిలు బ్యాంకులు విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు ప్రైవేటీకరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.( రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు కార్మికులకు కనీస వేతనం అందని ద్రాక్ష పండుగ మారిందని అన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అందరికీ కనీస వేతనం 32 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ. అన్ని సమస్యల పరిష్కారానికై ఆగస్టు 10వ తారీఖున జైలు భరో ఆందోళన కార్యక్రమంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో విజయవంతం చేయడానికి ప్రజలు రైతులు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

## రామాజిపేట ఉన్నత పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**రాయికల్ ప్రతినిధి ఆగస్టు 8 అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని



రామాజీపేట ఉన్నత పాఠశాలలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతీకగా నిలిచే బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు విద్యార్థులు తెలంగాణ జానపద పాటలు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది విద్యార్థులు బోనాల పండుగ యొక్క చారిత్రక సంస్కృతిక ప్రాధాన్యతను తెలియజేస్తూ మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిందిగా బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రమేష్, గ్రామ సర్పంచు బెజ్జంకి మోహన్, ఏఎంసీ చైర్మన్ ఇద్ధం లక్ష్మి, ఉపసర్పంచ్ ఇద్ధం సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విజయ్, కిరణ్, రమ, జ్యోతి, యశోద, వర్మ, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కృష్ణమూర్తిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి

**రఘునాథపల్లి/ అక్షర రేఖ)**



**ఆగస్టు 8:** జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, బీసీ రాష్ట్ర నాయకుడు చింతకింది కృష్ణమూర్తి తల్లి చింతకింది మల్లమ్మ మృతి చెందగా శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్ళి నివాళులర్పించారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ మండల అధ్యక్షుడు కొల్లూరు శివకుమార్ గుప్తా, బీసీ రాష్ట్ర నాయకుడు క్రాంతి కుమార్. బీసీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లో కుంట్ల ప్రవీణ్. కాంగ్రెస్ బృందం కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ మల్లమ్మ మరణం అత్యంత బాధాకరమని, కృష్ణమూర్తి కుటుంబం ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుసిగంపుల ఆంజనేయులు గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ కాంగ్రెస్‌లో ఐక్యంగా పనిచేయాలి

**కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం**

**గ్రూపు రాజకీయాలకు తావులేకుండా ముందుకు సాగాలి**

**ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను**

**బూత్ స్థాయి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**వరంగల్ జిల్లా బ్యూరో**

**(జనగామ)ఆగస్టు 08 అక్షర రేఖ న్యూస్** జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ సమీక్ష సమావేశం, నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మండల, టౌన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల సమావేశం, సన్మాన కార్యక్రమం, నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి లకావత్ ధన్వంతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య, పాలకుర్తి ఎమ్మెల్యే శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ, పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీలు, అనుబంధ సంఘాల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా, క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీని మరింత పటిష్టం చేయడం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించి చర్చించారు. గ్రూపు రాజకీయాలకు తావులేకుండా ఐక్యంగా పనిచేయాలి: డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మాట్లాడుతూ జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. వ్యక్తిగత విభేదాలు, నాయకుల మధ్య వైషమ్యాలు, గ్రూపు రాజకీయాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం ఐక్యంగా పనిచేయాలని కోరారు. తాను గిరిజన మహిళగా డీసీసీ అధ్యక్షురాలిగా అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జనగామలో 24 గంటలు అందుబాటులో ఉంటూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పారు. నాయకుల మధ్య ఉన్న విభేదాలు, గొడవలను తన వద్దకు తీసుకురావడం కంటే సమన్వయంతో పరిష్కరించుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో అంతర్గత విభేదాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. గతంలో డీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన జంగా రాఘవరెడ్డి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హయాంలోనూ ఫిర్యాదులు వచ్చిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ప్రస్తుతం తాను డీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో కూడా ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి ప్రతి ఇంటికీ తీసుకెళ్లే బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ మరింత బలపడుతుందని ధన్వంతి అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీకి ఒక సైనికుడిలా పనిచేయాలి ఎంపీ కడియం కావ్య వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక అంశంపై పోరాటం ప్రారంభిస్తే చివరి వరకు పోరాడుతారని అన్నారు. ప్రజా సమస్యలు, పేద విద్యార్థుల సమస్యలు, పేపర్ లీకేజీలు వంటి అంశాలపై ఆయన నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని, రాబోయే రెండేళ్లు కష్టపడి పనిచేస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉందని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండాలని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని చూస్తున్నాయని, వారికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. జనగామలో కాంగ్రెస్ జెండా బలంగా ఎగరాలంటే ప్రస్తుతం పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలను సమన్వయంతో పనిచేసేలా ప్రోత్సహించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పార్టీ నాయకులు, కార్యకర్తలకు పదవులు, అవకాశాలు వస్తాయని పేర్కొంటూ "కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు" అని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బూత్ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. "ఎంత పెద్ద పాము అయినా చలి చీమల వల్ల చనిపోతుంది" అంటూ బీజేపీపై వ్యాఖ్యానించిన కడియం కావ్య.. ప్రజల చేతిలో బీజేపీకి ఓటమి తప్పదని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.



కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి: వై టి డి ఏ బోర్డు మెంబర్ డా. లక్ష్మీనారాయణ నాయక్ వై టి డి ఏ బోర్డు మెంబర్ డా. లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. పార్టీలో చిన్నచిన్న అభిప్రాయ భేదాలు సహజమేనని, వాటిని పక్కనపెట్టి పార్టీ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. వ్యక్తిగత రాజకీయాలకు, గ్రూపు విభేదాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా కాంగ్రెస్ జెండా, పార్టీ బలోపేతమే అందరి ప్రధాన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటి ప్రయోజనాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త పార్టీకి ఒక సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని డా. లక్ష్మీనారాయణ నాయక్ పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో కాంగ్రెస్‌కు మరింత బలం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా, పట్టణ, మండల, అనుబంధ సంఘాల కార్యవర్గాలు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలతో మరింత బలమైన అనుబంధాన్ని ఏర్పరచాలని పిలుపునిచ్చారు. నూతన కార్యవర్గాలు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ఐక్యత, సమన్వయం, క్షేత్రస్థాయి ప్రజా సంబంధాలు, పార్టీ బలోపేతం అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని నాయకులు సూచించారు.

## రాజీనామా బాటలో మున్సిపల్ కౌన్సిలర్లు ?

- అధికారుల తీరుపై కౌన్సిలర్ల అసంతృప్తి
- వార్డుల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయంటూ ఆవేదన
- శానిటేషన్, చెత్త సేకరణపై తీవ్ర అసహనం
- కౌన్సిలర్లుగా మమ్మల్ని అధికారులు లెక్క చేయడం లేదు




**జగిత్యాల –ఆగస్టు 8 అక్షర రేఖ న్యూస్ సురేష్ కుమార్** జగిత్యాల పట్టణ బల్దియాకు ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం కొలువుదీరి ఆరు నెలలు కూడా పూర్తికాకముందే మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ల మధ్య విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. తమ వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, అధికారులు తమ మాటలను పట్టించుకోవడం లేదని పలువురు కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా శానిటేషన్ సిబ్బంది సక్రమంగా వార్డులకు రావడం లేదని, చెత్త సేకరణ వాహనాలు ప్రతిరోజూ రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. వార్డుల ప్రజలకు అవసరమైన పలు మున్సిపల్ సేవలు, ముఖ్యంగా మోటేషన్ పనులు, పేరు లో సవరణలు, టాక్స్ రివిజన్, లకు అధికారుల సహకారం లేకపోవడంతో చేయలేకపోతున్నామని వారు వాపోతున్నట్లు సమాచారం. ఇటీవల కురిసిన వర్షాలతో పలు వార్డుల్లో నీరు నిలిచి, మురుగు కాలువలు చెత్తతో నిండిపోయినప్పటికీ వాటిని శుభ్రం చేసేందుకు సిబ్బందిని పంపాలని పలుమార్లు కోరినా స్పందన అంతంతమాత్రంగానే ఉందని కౌన్సిలర్లు లోలోపల మదనపడుతున్నట్లు తెలుస్తోంది. గతంలోనూ ఇదే అంశంపై కౌన్సిలర్లు తమ అసంతృప్తిని వ్యక్తం చేయగా, మున్సిపల్ చైర్‌పర్సన్ వారితో మాట్లాడి అధికారులు పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని, తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించినట్లు సమాచారం. అయితే పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని కొందరు కౌన్సిలర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. వివక్షకు గురవుతున్న మైనార్టీ వార్డు కౌన్సిలర్...! జగిత్యాల పట్టణంలో కౌన్సిలర్లకు ప్రాధాన్యత లభించడం లేదనేది ఒకవైపు అయితే మరోవైపు మైనార్టీ వార్డులలో కౌన్సిలర్లుగా గెలిచినవారు తీవ్ర వివక్షకు గురవుతున్నామని బాధపడుతున్నారు.. ఎన్నికల్లో మాపై పోటీ చేసి ఓడిపోయిన వారికి వార్డుపనులలో అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఓడిన అభ్యర్థులు మాకు అగ్రశ్రేణి నాయకుల అండ ఉందని వార్డులో మామటే చెల్లుబాటు అవుతుందని అంటున్నట్లు తెలుస్తోంది.. ఉదాహరణకు వార్డులలో ఇచ్చిన ఎలక్ట్రిక్ వాహనాల విషయంలో ఓ కౌన్సిలర్ ప్రతిపాదించిన వారికి కాకుండా అతని చేతిలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి ప్రతిపాదించిన వారికి మంజూరైనట్లు విశ్వాసనీయ సమాచారం.. రాజీనామా చేస్తేనే సమస్యకు పరిష్కారమా? "వార్డుల్లో ప్రజలకు మేమేం సమాధానం చెప్పాలి? అధికారులు సహకరించకపోతే కౌన్సిలర్‌గా ఉండి ప్రయోజనం ఏమిటి?" అంటూ కొందరు కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లుగా పరిస్థితి ఇలాగే కొనసాగితే కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేయడమే మేలనే ఆలోచనలో కొందరు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈ రాజీనామా అంశం ఎంతవరకు కార్యరూపం దాల్చుతుందో వేచి చూడాల్సి ఉంది. అధికారులు--కౌన్సిలర్ల మధ్య నెలకొన్న ఈ అంతర్గత ఆధిపత్య పోరు చివరకు ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో జగిత్యాల లో ఆసక్తికరంగా మారింది.

## ప్రతి నెల రెండో శనివారం రక్తదాన శిబిరాలు నిర్వహిస్తాం




విజయవంతంగా ముగిసిన "శ్రీనివాసుల మెగా రక్తదాన శిబిరం" -- 63 యూనిట్ల రక్తం సేకరణ "సేవకు మారుపేరు శ్రీనివాస్" అనే నినాదంతో, "పేగు బంధం కాదిది... పేరు బంధం" అనే సత్సంకల్పంతో సమాజ సేవే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "శ్రీనివాసుల మెగా రక్తదాన శిబిరం" విజయవంతంగా ముగిసింది.

జగిత్యాల కోరుట్ల ఆగస్టు 8 అక్షర రేఖ న్యూస్ తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ నిర్ణయం మేరకు ప్రతి నెల రెండో శనివారం క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి తెలిపారు. ఇందులో భాగంగా శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు కరీంనగర్, వికారాబాద్ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించగా, మొత్తం 63 మంది శ్రీనివాస మిత్రులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 10:30 గంటలకు నిర్వహించిన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా హాజరైన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. లక్ష్మీనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్యామ్ రాజ్, తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి వూట్కూరితో కలిసి ప్రారంభించారు. శ్రీరాముల శ్రీనివాస్, నీలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోరుట్లకు చెందిన శ్రీనివాస మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ప్రాంతాల వారీగా రక్తదాతల వివరాలు – కోరుట్ల -- 32 మంది – కరీంనగర్ -- 23 మంది – వికారాబాద్ -- 8 మంది ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి మాట్లాడుతూ, తలసేమియా వ్యాధిగ్రస్తులకు, అత్యవసర శస్త్రచికిత్సలు అవసరమైన వారికి, ప్రమాదాలకు గురైన బాధితులకు సకాలంలో రక్తం అందించి ప్రాణాలను కాపాడటమే రక్తదాన శిబిరాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీనివాసులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు సంస్థ కృషి చేస్తోందన్నారు. ప్రస్తుతం సంస్థతో 40,000 మందికి పైగా శ్రీనివాసులు 56 వాట్సాప్ గ్రూపుల ద్వారా సమన్వయం చేసుకుంటూ నిరంతరం సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారని వివరించారు. వికారాబాద్ లో మాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 8 మంది శ్రీనివాసులు రక్తదానం చేశారు. కరీంనగర్‌లో జరిగిన రక్తదాన కార్యక్రమంలో పైడ శ్రీనివాస్, గాండ్ల శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్, గంట్ల శ్రీనివాస్ రెడ్డి, అవినాష్ రెడ్డి, అభిలాష్ రెడ్డి, సామ శ్రీనివాస్, క్రాంతి, గోనె శ్రీనివాస్, ఆనందరావు, ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జి డాక్టర్ ఉష, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన ప్రతి రక్తదాతకు, కార్యక్రమ విజయానికి సహకరించిన సంస్థ సభ్యులకు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం -- ప్రాణదానం అనే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ప్రతి నెల రెండో శనివారం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ, మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను చేపడతామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి స్పష్టం చేశారు.

## తెలంగాణ శ్రీనివాసుల సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**జగిత్యాల కోరుట్ల ఆగస్టు 8 అక్షర రేఖ న్యూస్ సురేష్** కరీంనగర్‌కు చెందిన తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఫౌండర్ చైర్మన్ ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో తెలంగాణ శ్రీనివాసుల సంస్థ కోరుట్ల శ్రీనివాసు మిత్రుల ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 20 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్, జిల్లా మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది హాజరై రక్తదాతలను అభినందించారు. అలాగే జగిత్యాల నుంచి గాజుల శ్రీనివాస్, బోగా శ్రీనివాస్‌తో పాటు పలువురు శ్రీనివాస్ మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలంగాణ శ్రీనివాసుల సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## సీనియర్ పాత్రికేయులు ను పరామర్శించిన డా.భోగ శ్రావణి



**రాయికల్ ప్రతినిధి ఆగస్టు 8 అక్షర రేఖ న్యూస్ సురేష్** రాయికల్ పట్టణం లో సీనియర్ పాత్రికేయులు చింతకుంట సాయికుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా వారిని శనివారం రోజు వారి స్వగృహంలో కలిసి పరామర్శించిన బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి, వారి వెంట నాయకులు రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అన్నవేని వేణు, కౌన్సిలర్లు పుర్రె శ్రీధర్, కునారపు భూమేష్, వేముల రాము, శ్రీకాంత్ రెడ్డి, సింగని సతీష్,రాజేశం,నర్సయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి 'ప్రగతి' బోనాల జాతర వేదిక




**రాయికల్ ప్రతినిధి ఆగస్టు 8 అక్షర రేఖ న్యూస్ సురేష్**తెలంగాణ పల్లె సంస్కృతి పరిమళించింది.. జానపద కళారూపాలు కనువిందు చేశాయి.. బోనాల సందడితో రాయికల్ పురవీధులు మార్మోగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తిభావాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 'ప్రగతి బోనాల జాతర'ను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, జోగిని--పోతురాజుల విన్యాసాలు, నృత్యాలు, కోలాటాలు, నవదుర్గల వేషధారణలతో సాగిన శోభాయాత్ర పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ప్రగతి ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన శోభాయాత్ర శివాజీ బొమ్మ,పాత బస్టాండ్, మార్కెట్ వీధుల మీదుగా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలతో పాల్గొనగా.. జోగిని, పోతురాజుల విన్యాసాలు, కోలాటం, యోగ్‌చాప్, నవదుర్గల వేషధారణలు శోభాయాత్రకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. శోభాయాత్రలో ప్రత్యేకంగా రూపొందించిన బోనాల శకటం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తిభావాన్ని ప్రతిబింబించేలా రూపొందించిన శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల నృత్యాలు, జానపద కళారూపాల ప్రదర్శనలతో పురవీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది. శోభాయాత్ర పోచమ్మ దేవాలయానికి చేరుకున్న అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు అమ్మవారికి బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కేవలం పుస్తక విజ్ఞానం అందించడం మాత్రమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, జానపద కళారూపాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మన పండుగలు మన సంస్కృతికి ప్రతిరూపాలని, వాటిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకుని, భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతోనే 'ప్రగతి బోనాల జాతర' నిర్వహించినట్లు తెలిపారు. బోనాల జాతర సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీశాయి. జోగిని, పోతురాజుల విన్యాసాలు, నవదుర్గల వేషధారణ, కోలాటం, నృత్యాలు, యోగ్‌చాప్ ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థుల ఉత్సాహం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రగతి బోనాల జాతర విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ , కరస్పాండెంట్ జయశ్రీ, ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడమే ప్రధాన లక్ష్యం

అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగిపోకూడదు -- అర్హత లేని వారి పేర్లు జాబితాలో ఉండకూడదు ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్ ప్రక్రియను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ 2026) కార్యక్రమం ద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన, తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి అన్నారు. 2026 కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్, సవరించిన ఎన్నికల షెడ్యూల్ తదితర అంశాలపై శుక్రవారం రాజేంద్రనగర్ ఆర్డీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25, 2026 నుంచి ఆగస్టు 10, 2026 వరకు బూత్ స్థాయి అధికారులు (దీూలు) ఇంటింటి సందర్శనలు నిర్వహించి ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేస్తారని తెలిపారు. ఆగస్టు 10న పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ, ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ముసాయిదా జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టనున్నట్లు వివరించారు. అనంతరం అక్టోబర్ 19, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలకు సంబంధించి ఎన్నికల సంఘం దీూలకు ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి తీసుకు వచ్చినందున, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు ముందే ఓటర్ల వివరాల్లో అవసరమైన సవరణలను పూర్తిస్థాయిలో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. "అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకూడదు. అదే సమయంలో అర్హత లేని వ్యక్తుల పేర్లు కూడా ఓటరు జాబితాలో ఉండకూడదు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా, ఎలాంటి తప్పులకు తావు లేకుండా రూపొందించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం" అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్న నేపథ్యంలో ఎన్యుమరేషన్ ఫారాల కరెక్షన్, డిజిటలైజేషన్ తదితర ప్రక్రియలను ఆగస్టు 10లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు నాలుగు అంశాలపై పరిశీలన ప్రస్తుతం ఉన్న ఓటర్ల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు తదితర అంశాలను పరిగణన లోకి తీసుకుని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రధానంగా పోలింగ్ కేంద్రాల పేరు మార్పు, స్థల మార్పు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల విలీనం అనే నాలుగు అంశాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఓటర్లకు మరింత సౌకర్యవంతంగా ఉండే ప్రత్యామ్నాయ భవనం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల స్థల మార్పుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, నిర్దేశిత పరిమితికి మించి ఓటర్లు ఉన్న ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై పరిశీలన చేస్తున్నామని చెప్పారు. గతంలో 1,400 మంది ఓటర్ల పరిమితి ఉండగా, ప్రస్తుతం అది 1,200కు తగ్గిన నేపథ్యంలో సంబంధిత నిబంధనల ప్రకారం కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తగినంత ఓటర్ల సంఖ్య లేని పోలింగ్ కేంద్రాలను సమీపంలోని ఇతర పోలింగ్ కేంద్రాలతో విలీనం చేసే ప్రతిపాదనలను కూడా నిబంధనల ప్రకారం పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. గేటెడ్ కమ్యూనిటీల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు పరిశీలన పట్టణ ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ఆయా ప్రాంతాల్లో నివసించే ఓటర్లకు పోలింగ్ రోజున మరింత సౌకర్యం కల్పించేందుకు గేటెడ్ కమ్యూనిటీ లకు సమీపంలో లేదా నిబంధనలకు అనుగుణంగా ఆయా కమ్యూనిటీ లలోనే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సూచనలు చేశారు. ఒకే ప్రాంతంలో రెండు లేదా మూడు పోలింగ్ కేంద్రాలు ఉన్న సందర్భాల్లో ఓటర్లకు మరింత



చేరువగా, సౌకర్యవంతంగా ఉండే ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపు సమయంలో కూడా సంబంధిత వివరాలు, సమగ్రంగా పరిశీలించి, నిర్ధారణ అనంతరం మాత్రమే పేర్లను తొలగించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు చేసిన సూచనలను పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ూ×=--2026 ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, దీూలు, ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేసి పారదర్శకమైన, విశ్వసనీయమైన, తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఎల్‌బీ నగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, ఈఆర్‌ఓలు సరిత, పార్థసింహా రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డిఆర్‌ఓ శారద దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ×చీజ నుంచి గౌరీ సతీష్, దీ=ూ నుంచి సత్తు వెంకట్ రమణ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బాబు లాల్, దీజీూ నుంచి ఎన్. మల్లారెడ్డి, ఎస్. విజయ్ కుమార్, దీూ్రా నుంచి బి. అనంత రాములు, అదిరాల రవి కుమార్, ూ×వీ×వీ నుంచి మహమ్మద్ తాహెర్, జూ× నుంచి కే. నరసింహారెడ్డి, జే. ఆనంద్ గౌడ్, విజయానందన్, జే. సదానందం, జి. శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

# డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోయినా ఆందోళన చెందవద్దు

నోటీసు అందిన ఓటర్లు మాత్రమే సంబంధిత ూజు=ూలకు అవసరమైన పత్రాలు సమర్పించాలి రంగారెడ్డి జిల్లా పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ --2026) ప్రక్రియలో భాగంగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు కనిపించని లేదా సంబంధిత కారణాలతో నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పష్టం చేసింది. నోటీసు జారీ చేయడం అనేది ఓటరు పేరు తుది ఓటరు జాబితా నుంచి తొలగించినట్లు కాదని, సంబంధిత ఓటరు తన అర్హతను నిరూపించుకునేందుకు అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అవకాశం కల్పించడమేనని అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు మాత్రమే తమకు వర్తించే పత్రాలలో సంబంధిత పత్రం యొక్క స్వయంగా ధృవీకరించిన ప్రతిని సంబంధిత లికు సమర్పించాలని సూచించారు. సమర్పించగల పత్రాలు లి కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ప్రభుత్వ రంగ సంస్థల్లో (ూుఖ) పనిచేసే ఉద్యోగి/పెన్షనర్‌కు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా లి 01.07.1987కు ముందు భారతదేశంలో ప్రభుత్వం, స్థానిక సంస్థలు, బ్యాంకులు, పోస్టాఫీసు, ూ×జ లేదా ప్రభుత్వ రంగ సంస్థలు జారీ చేసిన గుర్తింపు కార్డు/ధృవీకరణ పత్రం/ఇతర అధికారిక పత్రం. లి సంబంధిత అధికార సంస్థ జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం లి పాస్‌పోర్ట్. లి గుర్తింపు పొందిన విద్యా బోర్డులు/విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్/విద్యా ధృవీకరణ పత్రం. లి సంబంధిత రాష్ట్ర అధికార సంస్థ జారీ చేసిన శాశ్వత నివాస ధృవీకరణ పత్రం లి అటవీ హక్కుల ధృవీకరణ పత్రం సంబంధిత అధికార సంస్థ జారీ చేసిన ూదీజ/ూజ/ూ లేదా ఇతర కుల ధృవీకరణ పత్రం. వర్తించే చోట(చీ=జ)లికు సంబంధించిన పత్రాలు. చట్టం/పరిపాలనా నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు నిర్వహించే లి ప్రభుత్వం జారీ చేసిన భూమి/ఇంటి కేటాయింపు ధృవీకరణ పత్రం.లి ఆధార్‌కు సంబంధించి, భారత ఎన్నికల సంఘం 09.09.2025న జారీ చేసిన లేఖ నం. లి23/2025-లిలో పేర్కొన్న మార్గదర్శకాలు వర్తిస్తాయి. జనన తేదీ ఆధారంగా సమర్పించాల్సిన పత్రాలు 01.07.1987కు ముందు భారతదేశంలో జన్మించిన వారు: తమ జనన తేదీ మరియు/లేదా జన్మస్థలాన్ని నిర్ధారించే పై జాబితాలోని ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించాలి. 01.07.1987 నుంచి 02.12.2004 మధ్య భారతదేశంలో జన్మించిన వారు: తమ జనన తేదీ మరియు/లేదా జన్మస్థలాన్ని నిర్ధారించే పత్రంతో పాటు, తండ్రి లేదా తల్లి జనన తేదీ/జన్మస్థలాన్ని నిర్ధారించే పత్రాన్ని కూడా సమర్పించాలి. 02.12.2004 తర్వాత భారతదేశంలో జన్మించిన వారు: తమకు సంబంధించిన పత్రంతో పాటు తండ్రి మరియు తల్లి జనన తేదీ/జన్మస్థలాన్ని నిర్ధారించే పత్రాలను సమర్పించాలి. తల్లిదండ్రుల్లో ఎవరైనా భారతీయ పౌరులు కాకపోతే, వారి జనన సమయంలో చెల్లుబాటులో ఉన్న పాస్‌పోర్ట్, వీసా ప్రతులను సమర్పించాలి. భారతదేశం వెలుపల జన్మించిన వారు: విదేశాల్లోని భారత రాయబార కార్యాలయం/మిషన్ జారీ చేసిన జనన నమోదు ధృవీకరణకు సంబంధించిన ఆధారాన్ని సమర్పించాలి. రిజిస్ట్రేషన్/నేచురలైజేషన్ ద్వారా భారతీయ పౌరసత్వం పొందిన వారు: భారతీయ పౌరసత్వ నమోదు ధృవీకరణ పత్రం సమర్పించాలి. నోటీసు అందిన వారికి మాత్రమే పత్రాల సమర్పణ డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోయిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పష్టం చేసింది. సంబంధిత ూజు=ూ నుంచి నోటీసు అందుకున్న ఓటర్లు మాత్రమే,



నోటీసులో సూచించిన విధంగా అవసరమైన పత్రాలను సమర్పించాలి. నోటీసు అందినంత మాత్రాన ఓటరు పేరు తొలగించబడినట్లు భావించరాదని, సంబంధిత పత్రాలను నిర్ణీత విధానంలో సమర్పించి తమ అర్హతను నిర్ధారించుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. అందువల్ల నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, నోటీసులో పేర్కొన్న సూచనల ప్రకారం సంబంధిత సంప్రదించి అవసరమైన పత్రాలను సమర్పించాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం సూచించింది. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, పారదర్శకంగా మరియు నిబంధనలకు అనుగుణంగా 2026 ప్రక్రియను నిర్వహించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# ఆగస్టు 10 న జైల్ భరో ను విజయవంతం చేయండి..

**-డివైఎఫ్ఐ నాయకులు**

రెబ్బెన, (అక్షర రేఖ) : రెబ్బెన మండల కేంద్రంలో రాంపూర్ గ్రామం వద్ద కరపత్రాలు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం దినాకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు, అఖిల భారత కిసాన్ సభ ఏఐకేఎస్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఏ ఐ ఏ డబ్ల్యు సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జైల్ భరో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని 335 గ్రామాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లా పరిధిలోని 15 మండల కేంద్రాలు, రెండు మున్సిపల్ కేంద్రాల్లో భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు వ్యతిరేకంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ అమలైతే ఎనిమిది గంటల పనిదినం స్థానంలో 12 గంటల పనిదినం అమలయ్యే ప్రమాదం ఉందని, కనీస వేతనాల హక్కు బలహీనపడుతుందని, స్కీం వర్కర్లకు శాశ్వత ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని, కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు



కూడా హరించబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసి కొనసాగించాలని, కార్పొరేట్ అనుకూల విధానాలను, చట్టాలను సవరించాలని డిమాండ్ చేశారు. ఆశా, అంగన్‌వాడీ, ఐకేపీ ఆర్‌పీలు, హాస్టల్ ఉద్యోగులు, డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్, మధ్యాహ్న భోజన పథకం, మున్సిపల్, సింగరేణి, హెల్త్--104 తదితర స్కీం వర్కర్లు, వివిధ రంగాల కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చాపిడి పురుషోత్తం, మండల ఉపాధ్యక్షులు గజానంద్, వంశీ, డివైఎఫ్ఐ మండల నాయకులు రైతులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా "వరల్డ్ అబాకస్ డే"



**రాయికల్ ప్రతినిధి ఆగస్టు 8 అక్షర రేఖ న్యూస్ సురేష్** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో "వరల్డ్ అబాకస్ డే" ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ, విద్యార్థులు అందరూ అబాకాస్ డే సందర్భంగా అబాకస్ కు సంబంధించిన మ్యాథ్స్ ఆక్టివిటీస్ చేస్తూ ఎంతో ఆస్వాదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ మాట్లాడుతూ అబాకస్ అనేది అంకగణిత లెక్కలు చేయడానికి ఉపయోగించే పురాతన గణన సాధనం (దీనిని తెలుగులో 'పూసలపాటీ' అంటారు). ఇది ఒక చట్రంపై తీగలు మరియు పూసలను కలిగి ఉంటుంది. పిల్లల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, గణిత నైపుణ్యాలను పెంచడానికి ఇది సహాయపడుతుంది. ప్రపంచంలోని మొట్టమొదటి కాలిక్యులేటర్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. చట్రంపై పూసలను కదిలించడం ద్వారా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు సులభంగా చేయవచ్చు. ఇది పిల్లల మెదడు పనితీరును వేగవంతం చేసి, మౌఖిక లెక్కలు (మెంటల్ మాథ్స్) చేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత, సాయి హర్ష, దీపిక, శివాని, సౌజన్య, కళ్యాణి, మాలతి, అహల్య, గాయత్రి, గీత రాణి, ప్రవళిక, కావ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అదిలాబాద్ పురుషులు, మహిళల జట్లు సెమి ఫైనల్ కు ఎంపిక..



**రెబ్బెన, (అక్షర రేఖ) :** ఆగస్టు 7నుండి 9వరకు వనపర్తి లో జరుగు టోర్నమెంట్లో ఉమ్మడి ఆదిలాబాద్ పురుషుల జట్టు ఉమ్మడి అదిలాబాద్ మహిళల జట్టు సెమి ఫైనల్ కు చేరుకున్నాయి మహిళల జట్టు మెదక్ జట్టుపై35-25,35-24,కరీంనగర్ జట్టుపై35-22,35-24నల్గొండ జట్టు పై35-24,35-28 గెలిచి సెమీఫైనల్ చేరుకున్నది. పురుషుల జట్టు నల్గొండ 35-20,35-22మహబూబ్నగర్ జట్టు పై 35-23,35-24మెదక్ 35-22-35-22జట్టుపై గే గెలిచి సెమీఫైనల్ చేరుకున్నాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఎస్ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ వర్కింగ్ అధ్యక్షులు ఆర్ నారాయణ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సంయుక్త బాల్ బ్యాడ్మింటన్ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఎగ్జిట్ మెంబర్స్ ఆర్ రామకృష్ణ రెడ్డి, కుమ్మరి మల్లేష్, జై శ్రీధర్, కే నరేష్ పాల్గొన్నారు,ఠశాల ప్రిన్సిపల్ గంగాధర్ మాట్లాడుతూ అబాకస్ అనేది అంకగణిత లెక్కలు చేయడానికి ఉపయోగించే పురాతన గణన సాధనం (దీనిని తెలుగులో 'పూసలపాటీ' అంటారు). ఇది ఒక చట్రంపై తీగలు మరియు పూసలను కలిగి ఉంటుంది. పిల్లల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, గణిత నైపుణ్యాలను పెంచడానికి ఇది సహాయపడుతుంది. ప్రపంచంలోని మొట్టమొదటి కాలిక్యులేటర్లలో ఒకటిగా పరిగణించబడుతుంది. చట్రంపై పూసలను కదిలించడం ద్వారా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు సులభంగా చేయవచ్చు. ఇది పిల్లల మెదడు పనితీరును వేగవంతం చేసి, మౌఖిక లెక్కలు (మెంటల్ మాథ్స్) చేసే సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత, సాయి హర్ష, దీపిక, శివాని, సౌజన్య, కళ్యాణి, మాలతి, అహల్య, గాయత్రి, గీత రాణి, ప్రవళిక, కావ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## 'మూడు చేపల కథ' లఘు చిత్రానికి క్లాప్ కొట్టి ప్రారంభించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఆగస్టు 8** అంబటి సిద్దార్థ దర్శకత్వంలో, వెంకీ, కిరణ్, సిద్దు హీరోలుగా, సాయి ఫణీంద్ర ఫోటోగ్రఫీతో హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల్లో తెరకెక్కుతున్న 'మూడు చేపల కథ' లఘు చిత్ర షూటింగ్‌ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. లఘు చిత్రం ప్రేక్షకుల ఆదరణ పొందడంతో పాటు, చిత్ర యూనిట్‌లోని ప్రతి ఒక్కరికీ మంచి పేరు, గుర్తింపు లభించాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ప్రతి ఒక్కరికీ మరిన్ని మంచి అవకాశాలు రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఇండస్ట్రియల్ అసోసియేషనర్లకు లేఖ రాస్తానని తెలిపారు. బీఆర్?ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఈ పాలసీని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. పరిశ్రమ కోసం ఇంకోచోట భూమి ఇస్తున్నప్పుడు ఈ భూమిని ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇవాళ మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన ఆయన హిల్ట్ పాలసీ కింద చెల్లింపులు చేసేవారు ఆర్థిక నష్టాన్ని చవిచూస్తారని హెచ్చరించారు. పారిశ్రామికవేత్తలు భూ మాఫియాతో కుమ్మక్కు కావొద్దని? విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసినన్ని యాగాలు మరెవరూ చేయలేదని కేటీఆర్? పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు నిర్వహిస్తున్న వరుణ యాగాలు సహా వివిధ అంశాలపై ఆయన స్పందించారు. యాగాలు చేయడం తప్పు కాదు కానీ ప్రభుత్వం తన బాధ్యతలను కూడా నిర్వర్తించాలని తెలిపారు. దైవానుగ్రహానికి మానవ ప్రయత్నం తోడైనప్పుడే ఫలితాలు లభిస్తాయని హితవు పలికారు.

**'కాంగ్రెస్‌వి సిగ్గుమాలిన రాజకీయాలు'**



హరీశ్‌రావు దేవాలయానికి వెళ్తే కాంగ్రెస్ నాయకులు చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని కేటీఆర్? విమర్శించారు. చేతబడి, క్షుద్ర పూజలు చేస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నీచమైన, సిగ్గులేని రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. వ్యవసాయం, రైతుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డికి కనీస అవగాహన గానీ చిత్తశుద్ధి గానీ లేవని ఆక్షేపించారు. పాల మూరు బిడ్డనని చెప్పుకునే సీఎం ఆ జిల్లాకే సాగునీరు అందించడంలో విఫలమవుతున్నారని ఆయన? విమర్శించారు.

**కేసీఆర్ నాయకత్వంలో భారీ పోరాటం**

అధికారంలో ఉన్నా లేకపోయినా తాము ఎప్పుడూ రాష్ట్ర శ్రేయస్సునే కోరుకుంటామని కేటీఆర్? చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా వెళ్లేందుకు సిద్ధమన్న ఆయన 24 గంటల విద్యుత్ సరఫరా ఎక్కడ ఉందో కాంగ్రెస్ నాయకులు తనకు చూపించాలని సవాలు విసిరారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్ నీటిని తరలిస్తున్నా ఈ ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటోందని ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులను ఏపీ హరిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తాము బీభత్సమైన పోరాటం చేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ స్థాయిలోనే మరో ఉద్యమాన్ని ప్రారంభిస్తామన్నారు. గోదావరి బోర్డు సమావేశంపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం హైదరాబాద్?లో హైడ్రా పేరుతో పేదల కడుపు కొడుతోందంటూ ఆయన విమర్శించారు.

# ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల్లో వసూళ్ల దందా!

-మొదటిపేజీ తరువాయి

వెసులుబాటు లభిస్తుంది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు ఎన్‌బీఏ అధికారులను సంప్రదిస్తున్నారు.

**ఖర్చులుంటాయిగా అంటూ సమాధానాలు**

ఎన్‌బీఏ అక్రిడిటేషన్ పేరుతో వసూళ్లపై కొందరు తల్లిదండ్రులు, కాలేజీ సిబ్బందిని ప్రశ్నించగా నిర్వహణ ఖర్చులుంటాయిగా అంటూ దురుసుగా సమాధానాలిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం జేఎన్?టీయూ అధికారులు ఒక్కో విద్యార్థి నుంచి రూ.5,500లు వసూలు చేసుకోవాలని మౌఖికంగా ఆదేశించారు. కానీ కొన్ని కళాశాలలు రూ.22 వేల వరకూ వసూలు చేస్తున్నాయి. ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.నాగయ్యను వివరణ కోరగా వివరాలు తెలుసుకుని చర్యలు తీసుకుంటామన్నారు.

**అత్యధికంగా సీబీఐటీకి రూ.1.83 లక్షలు**

రాష్ట్రంలో 33 ఇంజినీరింగ్ కళాశాలల్లో లక్ష రూపాయలకు పైగా, రెండు కళాశాలలకు లక్ష రూపాయలుగా ఫీజును నిర్ణయించారు. ఈ మేరకు మొత్తం 160 ఇంజినీరింగ్? కాలేజీలకు కొత్త ట్యూషన్? ఫీజులను నిర్ధారిస్తూ విద్యాశాఖ ఇటీవల జీవో జారీ చేసింది. ఈ రుసుములు 2025–28 బ్లాక్? పీరియడ్?కు వర్తిస్తాయి. గత బ్లాక్? పీరియడ్?లో ఫీజు లక్ష రూపాయలు దాటిన కళాశాలల సంఖ్య 33 ఉండగా ఈసారి అంతే ఉండటం విశేషం. ఫీజు లక్ష రూపాయలు ఉన్న కళాశాలల సంఖ్య అప్పట్లో 7 కాగా ఇప్పుడు 2కి తగ్గింది. అత్యధికంగా సీబీఐటీకి ఫీజు రూ.1.83 లక్షలుగా నిర్ణయించారు. తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ 19 కళాశాలలకు ఇప్పటివరకు ఉన్న



ట్యూషన్? ఫీజులను తగ్గించడంతో పాటు 70 కళాశాలలకు ఒక్క రూపాయి కూడా పెంచకుండా ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దానికి ఆమోదం తెలుపుతూ సర్కారు జీవో జారీ చేసింది. కనీస ఫీజు రూ.45 వేలు ఉండగా 21 కళాశాలలకు ఆ రుసుమును ఖరారు చేశారు. తాజాగా నిర్ణయించిన ఫీజులు ప్రస్తుత (2025–26) నుంచే అమల్లోకి వస్తాయి. మూడేళ్ల బ్లాక్? పీరియడ్? అంటే 2025–26,2026–27,2027–28 విద్యా సంవత్సరాల్లో బీటెక్? మొదటి సంవత్సరంలో చేరినవారికి ఈ ఫీజులు వర్తిస్తాయి. ఆ విద్యార్థులు 4 ఏళ్ల పాటు అవే రుసుములు చెల్లించాల్సి ఉంటుంది. 19 కళాశాలల్లో తగ్గిన ఫీజులు : ఈ ఏడాది 19 కళాశాలలకు ఫీజు తగ్గించారు. అంటే గత విద్యా సంవత్సరం (2024–25) వరకు ఉన్న ఫీజులో టీఏఎఫ్?ఆర్?సీ కోత పెట్టింది. గత ఆగస్టులో ఎప్?సెట్? కౌన్సెలింగ్? సందర్భంగా విద్యార్థుల నుంచి పాత ఫీజులనే వసూలు చేశారు. ప్రభుత్వం కొత్త ఫీజులను నిర్ణయించిన తర్వాత ఒకవేళ తగ్గితే ఆ వ్యత్యాసాన్ని వెనక్కి చెల్లించాల్సి ఉంటుందని సాంకేతిక విద్యాశాఖ అప్పట్లో పేర్కొంది. ఈసారి 19 కళాశాలల్లో ఫీజు తగ్గడంతో అక్కడ సొంతంగా ఫీజు చెల్లించినవారికి ఆయా కాలేజీలు ఆ వ్యత్యాసం మొత్తాన్ని వెనక్కి ఇవ్వాల్సి ఉంటుంది.

# మనస్సు పులకించేలా పాకాల సరస్సుకు కొత్త సొబగులు

## విశేషంగా ఆకట్టుకుంటున్న అభివృద్ధి పనులు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చారిత్రక కట్టడాలు, దర్శనీయ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లాలోని కాకతీయుల పాలనా వైభవానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తున్న పాకాల సరస్సును అటవీ శాఖ అధికారులు మరింత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. పర్యాటకులకు ఆహ్లాదకర మైన వినూత్న మధురానుభూతులు కలిగించేలా సరికొత్తగా ముస్తాబు చేస్తున్నారు. ప్రకృతి అందాలతో సహజ సిద్ధంగా ఉన్న పాకాల ఇప్పుడు ఆధునిక హంగులతో కొత్త రూపు సంతరించుకుంటోంది.

**రాత్రి పూట కూడా బస చేసేలా**

పాకాల అభయారణ్యంలోని బయోడైవర్సిటీ పార్కులో చేపట్టిన పలు అభివృద్ధి పనులు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ రాత్రిపూట కూడా బస చేసేందుకు వసతులు కల్పించనున్నారు. సరస్సు కట్ట వెంబడి పాకాల ప్రత్యేకతలను తెలిపేలా ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు. తాగునీటి కోసం ఆర్?వో ప్లాంట్‌ను కూడా నెలకొల్పారు.

**చిలుకలగుట్టకు ట్రెక్కింగ్ చేసేలా**

తుంగబంధం సమీపంలోని తూము కింద ఉన్న కేన్ పార్క్ నుంచి గెస్ట్ హౌజ్ వరకు ఒక ట్రెక్కింగ్ మార్గాన్ని ఏర్పాటు చేశారు. సరస్సు మధ్యలో ఉన్న చిలుకలగుట్ట దాకా ట్రెక్కింగ్, సఫారీ సేవలను అందించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. చిలుకమ్మనగర్ మీదుగా 8 కిలోమీటర్ల సఫారీ ప్రయాణం చేసి, ఆ తర్వాత చిలుకలగుట్ట మీదికి చేరుకునేందుకు ట్రెక్కింగ్ చేసేలా ఒక రూట్ మ్యాప్ తయారు చేశారు. చిలుకలగుట్ట మీద నిర్మించిన రెండు అంతస్తుల వాచ్‌టవర్ మరో ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. దీని పైనుంచి సందర్శకులు సరస్సు, సమీపంలోని చెరువులు, కొండల మధ్య పరచుకున్న పచ్చదనం, విదేశీ వలస పక్షులతో పలు వన్యప్రాణులు కనువిందు చేసే అద్భుత దృశ్యాలను వీక్షించవచ్చు.

**అటవీ సంరక్షణపై అవగాహన కోసం**

పాకాల అభయారణ్యం అనేక రకాల వన్యప్రాణులకు, ఔషధ మొక్కలకు నిలయం. పర్యాటకులకు అటవీ రక్షణపై



అవగాహన కల్పించేలా పాకాల నుంచి మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ ప్రాంతం వరకు అటవీ ప్రాంతంలో సఫారీ పర్యటనలను నిర్వహించేందుకు ప్రతిపాదించారు. సహజంగానే పక్షులు, వన్యప్రాణులను వీక్షించేందుకు వీలుగా రెండు వాచ్‌టవర్‌లను ఏర్పాటు చేశారు. సౌరశక్తితో పనిచేసే మోటార్లను అమర్చి నీటి గుంతల నిర్మాణం చేపట్టి వన్యప్రాణుల దాహం తీర్చేలా చర్యలు చేపట్టారు.

**కట్టపై సైకిల్ సవారీ చేసేలా**

పాకాల అభయారణ్యంలో సఫారీ చేయొచ్చు. ఇందుకు ఒక్కొక్కరికి రూ.250 ఖర్చవుతుంది. అలాగే ప్రత్యేకంగా సఫారీ వాహనాన్ని రూ.2 వేలకు అద్దెకు తీసుకోవచ్చు. పాత అతిథి గృహం వద్ద రాత్రిపూట బస చేయడానికి ఒక్కొక్కరికి రూ.800 రుసుమును నిర్ణయించారు. గతంలో పర్యాటక శాఖ నిర్వహణలో ఉన్న ఏడు హరిత కాటేజీలను అటవీ శాఖకు బదిలీ చేశారు. ప్రస్తుతం వాటిని ఆధునికరిస్తున్నారు. సందర్శకుల కోసం క్యాంటీన్ సదుపాయాలను కల్పించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. పాకాల కట్ట వెంబడి సందర్శకులు ప్రయాణించేందుకు వీలుగా బ్యాటరీతో నడిచే వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. 'సైకిల్ రైడ్'? ద్వారా గంటకు రూ.20 చొప్పున సైకిళ్లను అద్దెకిస్తున్నారు.

**పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాట్లు**

పాకాల కట్ట దిగువన చిల్డ్రన్ పార్కును ఏర్పాటు చేశారు. ఇందులో చిన్నారులు ఆడుకోవడానికి జంపింగ్, ట్రాంఫోలిన్, టైర్‌నెట్, రోప్ టైర్స్ వంటి వివిధ రకాల ఆట వస్తువులను అందుబాటులో ఉంచారు. పక్కనే ఉన్న బట్టర్ ఫ్లై గార్డెన్‌లో రంగురంగుల సీతాకోక చిలుకలను చూస్తూ సెల్ఫీలు దిగొచ్చు. ఇక్కడికి వచ్చే పర్యాటకులు ఫంక్షన్లు, పార్టీలు చేసుకోవడానికి కట్ట దిగువన గణపతిదేవ వన మండపం నిర్మించారు. ఇక్కడ ప్రత్యేకంగా ఫోటో షూట్ కూడా అందుబాటులో ఉంది.

## తెలంగాణ ప్రజలకు ట్రిపుల్ బొనాంజా

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించనుడండగా.. నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పంపిణీ చేయనున్నారు. ఈ స్మార్ట్ కార్డులపై క్యూఆర్ కోడ్‌తో పాటు లబ్ధిదారుల అడ్రస్, పేర్లు ఉంటాయి. ఇక సీఎం రేవంత్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉంటాయి. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుల వివరాలు సులభంగా తెలుసుకోవచ్చు. ఇక కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక కొత్త పింఛన్లను ఇప్పటివరకు మంజూరు చేయలేదు. అయితే ఆగస్ట్ 15వ తేదీ నుంచి అర్హులైనవారికి కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నారు. ఇప్పటికే అర్హులైనవారి నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించింది. వారిలో అర్హులను గుర్తించి లబ్దిదారుల జాబితాలో చేర్చింది. పించన్ సొమ్మును నేరుగా లబ్దిదారుడి బ్యాంక్ ఖాతాలో వేయనున్నారు. గతంలో పోస్టాఫీస్ ద్వారా అందించేవారు. అయితే ఇప్పుడు నేరుగా బ్యాంక్ అకౌంట్లో జమ చేయనున్నారు.

**కొత్త పింఛన్ల పంపిణీ**

దాదాపు 2.50 లక్షల మందికి ఆగస్ట్ 15న పింఛన్లను పంపిణీ చేయనున్నారు. ఒంటరి మహిళలు, దివ్యాంగులు చేనేత, గీత కార్మికులు ఇందులో ఉన్నారు. ఇక ఇదే రోజు గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టం అమల్లోకి తీసుకురానున్నారు. ఆన్ లైన్ ఫుడ్, క్యాబ్, గ్రోసరీ డెలివరీ కార్మికులకు అండగా ఈ చట్టం తీసుకోస్తున్నారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం పలు నిర్ణయాలు అమలు చేయనున్నారు. వారికి వేతన కొత, అన్యాయ అంక్షల నుంచి రక్షణ కల్పించనున్నారు. ఈ మేరకు గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయనున్నారు.

## సాగునీటి నిర్వహణ డిజిటలైజేషన్

-మొదటిపేజీ తరువాయి

సిద్ధమవుతోంది. కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో దిల్లీలో నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో "డబ్ల్యూ–అమృతం" పథకంపై రాష్ట్ర నీటిపారుదలశాఖ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. డిజిటల్ విధానం ద్వారా వరదలు, కరవు పరిస్థితులను ముందుగానే అంచనా వేయడం మొదలు ప్రాజెక్టుల నిర్వహణ, చెరువుల పర్యవేక్షణ వంటివి ఒకే వేదికపైకి తీసుకురానున్నారు. కేవలం నీటి వివరాల సేకరణకే పరిమితం కాకుండా, ఆ సమాచారం ఆధారంగా సాగునీటి పంపిణీ, జలాశయాల నిర్వహణ, వరద నియంత్రణ, కరువు నిర్వహణలో శాస్త్రీయ నిర్ణయాలు తీసుకునే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. 2021 నుంచి 2025 మధ్య రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.35 కోట్లతో అభివృద్ధి చేసిన ఇరిగేషన్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్, గోదావరి బేసిన్ డిజిటల్ ట్విన్ సిస్టమ్‌ను ఇందులో ఉపయోగించనున్నారు. వీటన్నింటినీ సమన్వయం చేస్తూ 'స్టేట్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్'ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**ఎన్‌డబ్ల్యూఐసీ ద్వారా రియల్ టైమ్ డేటా**

తక్కువ సమయంలో వచ్చే వరదలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసే 'ఎర్లీ వార్నింగ్' సిస్టమ్‌ను డబ్ల్యూ–అమృతం పథకం కింద మరింత బలోపేతం చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,077 ఆటోమేటిక్ రెయిన్ గేజ్ స్టేషన్ల సమాచారాన్ని ఇరిగేషన్ డెసిషన్ సపోర్ట్ సిస్టమ్‌తో అనుసంధానిస్తారు. నేషనల్ వాటర్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ ద్వారా రియల్ టైమ్ డేటా అందుబాటులోకి రానుంది. డ్యామ్ సేఫ్టీ చట్టానికి అనుగుణంగా ప్రాజెక్టులకు ప్రత్యేక వరద హెచ్చరిక ప్రోటోకాల్స్ రూపొందిస్తారు. లైడార్ సర్వేలు చేసి, హై రెజల్యూషన్ డిజిటల్ ఎలివేషన్ మోడల్స్, వరద ముంపు మ్యాపింగ్, ఫ్లడ్ ప్లెయిన్ జోనింగ్ వంటి ఆధునిక వ్యవస్థలను కూడా అభివృద్ధి చేయనున్నారు.

**సర్వే ద్వారా కెపాసిటీ కర్వ్‌లను సిద్ధం**

రాష్ట్రంలో కోటి 25 లక్షల ఎకరాల సాగుభూమిలో దాదాపు 75 లక్షల ఎకరాలు ఎత్తిపోతల పథకాలపై ఆధారపడి ఉంది. భారీ వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించేందుకు గోదావరి బేసిన్‌లో విజయవంతమైన డిజిటల్ ట్విన్ టెక్నాలజీని, కృష్ణా బేసిన్‌తో విస్తరించాలన్నది ప్రభుత్వ ప్రతిపాదన. రాష్ట్రంలోని 44 వేల చిన్ననీటి వనరులు, చెరువుల నిర్వహణను కూడా డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్నారు. మరోవైపు ప్రధాన జలాశయాల్లో పూడిక కారణంగా కోల్పోయిన నిల్వ సామర్థ్యాన్ని గుర్తించేందుకు బాథిమెట్రిక్ సర్వే ద్వారా కెపాసిటీ కర్వ్‌లను సిద్ధం చేస్తారు. కాల్వల ద్వారా సాగునీటి పంపిణీని ఆధునిక సాంకేతికతతో నిర్వహించేందుకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టును పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకున్నారు.

**ప్రవాహం రియల్ టైమ్‌లో పర్యవేక్షణ**

కాల్వల వద్ద వాటర్ లెవల్ సెన్సార్లు, ఫ్లో మీటర్లు, గేట్ పొజిషన్ సెన్సార్లు, సోలార్ ఆధారిత స్మార్ట్ మానిటరింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేసి నీటి విడుదల, ప్రవాహం రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తారు. ఉపగ్రహాల సాయంతో ఆయకట్టు పంటల స్థితిని విశ్లేషిస్తూ ఇంజినీర్లకు ఎప్పటికప్పుడు నిర్వహణ సూచనలు అందిస్తారు. వరదలే కాదు కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కూడా డబ్ల్యూ–అమృతం ప్రాజెక్టులో ప్రత్యేక వ్యవస్థను అభివృద్ధి చేయనున్నారు. భవిష్యత్తులో వాతావరణ మార్పులను అంచనా వేసి కరవు సంవత్సరాల్లో నీటి కేటాయింపులు, జలాశయాల నిర్వహణకు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయనున్నారు.

## నేడు నర్సంపేటకు కేసీఆర్

**పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని నిర్ణయం**

**రేపు వరంగల్ జిల్లా నర్సంపేటకు వెళ్లనున్న కేసీఆర్**

**పెద్ది సుదర్శన్ కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థికసాయం చేయాలని నిర్ణయం**

**ఎల్లకాలం పెద్ది కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్న కేసీఆర్**



మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేటకు వెళ్లనున్నారు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించనున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వనున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆయన కుటుంబానికి పార్టీ తరఫున రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం చేయనున్నారు. ఈ మేరకు పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించి కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించారు. సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున, ఆయన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు, మొత్తంగా రూ.2.25 కోట్లు ఇవ్వాలని, ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయాలని నిర్ణయించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, కుటుంబ సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంటుందని కేసీఆర్ భరోసానిచ్చారు.

**గత నెల 31న పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి**

గత నెల 26న ఉదయం హనుమకొండలో పెద్ది సుదర్శన్?రెడ్డికి ఛాతీలో నొప్పి రావటంతో స్థానికంగా రోహిణి ఆసుపత్రికి తరలించారు. వైద్యులు కార్డియాక్ అరెస్ట్‌గా గుర్తించారు. గంట సేపు శ్రమించి తొమ్మిదిసార్లు సీపీఆర్ చేశాక కొంత ఫలితం కనిపించడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. 5 రోజులు మృత్యువుతో పోరాడిన పెద్ది సుదర్శన్ రెడ్డి గత నెల 31న కన్నుమూశారు.

**అంచెలంచెలుగా ఎదిగిన సుదర్శన్ రెడ్డి**

1974 ఆగస్టు 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నల్లబెల్లిలో రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన, 2014లో నర్సంపేట నుంచి బీఆర్?ఎస్? తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాతే పెళ్లి చేసుకుంటానని ప్రతిజ్ఞ చేసి, రాష్ట్రం సిద్ధించిన తరువాతే 2017లో లక్ష్మీ ప్రసన్న(స్వప్న)ను వివాహమాడారు. 2016లో తెలంగాణ సివిల్ సప్లయ్స్? కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2018లో నర్సంపేట నుంచి బీఆర్?ఎస్? ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూశారు.

## బిజినెస్

### 'యూపీఐ చెల్లింపులపై చార్జీలు'..
### ఫోన్‌పే సీఈవో కీలక ప్రకటన..!




యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు పడతాయంటూ జరుగుతున్న చర్చకు ఫోన్‌పే సీఈవో సమీర్ నిగమ్ తెరదించారు. సాధారణ వినియోగదారులు యూపీఐ ద్వారా డబ్బు పంపేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. 'భారతీయ వినియోగదారులందరికీ యూపీఐ ఉచితంగానే ఉంటుంది' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. లోక్‌సభలో కొత్త పన్ను సవరణ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించే అంశంపై చర్చ మొదలైంది. దాంతో యూపీఐ వాడితే సామాన్యుల నుంచి కూడా ఛార్జీలు వసూలు చేస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎండీఆర్ ఉంటే అది వ్యాపార సంస్థల పరిధిలోనే ఉంటుందని పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలిపింది. చిన్న దుకాణాలు, కిరాణా వ్యాపారులు యూపీఐ చెల్లింపులు స్వీకరించేందుకు ఎలాంటి ఎండీఆర్ చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. డిజిటల్ చెల్లింపులు స్వీకరించే వ్యాపారులు పేమెంట్ సేవల సంస్థలకు చెల్లించే రుసుమునే ఎండీఆర్ అంటారు. కొత్త నిబంధనల ప్రకారం రూ.2,000 కు మించిన కొన్ని వ్యాపార సంబంధిత ఎలక్ట్రానిక్ చెల్లింపులపై 0.25 శాతం నుంచి 0.4 శాతం వరకు ఎండీఆర్ విధించే అవకాశం ఉంది. వ్యక్తిగతంగా ఒకరి నుంచి మరొకరికి చేసే యూపీఐ చెల్లింపులకు ఇది వర్తించదు. కొత్త బిల్లు యూపీఐ వినియోగదారులపై నేరుగా ఛార్జీలు విధించడం లేదని పీసీఐ స్పష్టంచేసింది. దాదాపు పదేళ్లుగా బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ, ఆర్‌బీఐ కలిసి యూపీఐ వ్యవస్థ నిర్వహణ, సైబర్ భద్రత, మోసాల నివారణ వంటి ఖర్చులను భరిస్తున్నాయి. ఇకపై ఈ వ్యవస్థకు స్థిరమైన ఆర్థిక నమూనాపై చర్చ జరుగుతున్నది.

### భారత్‌లో ఏఐ ఎఫెక్ట్..
### కోతల కంటే కొత్త ఉద్యోగాలే ఎక్కువ!

కృత్రిమ మేధ రాకతో టెక్ కంపెనీల్లో వరుస లేఆఫ్‌లు కలవరపెడుతున్నప్పటికీ.. ఏఐ వల్ల పని చేసే విధానం మారుతుందనేది నిపుణుల మాట. అందుకు తగ్గట్లుగానే భారత్‌లో ఏఐ కారణంగా కోతల కంటే కొత్త ఉద్యోగాల సృష్టే ఎక్కువగా జరిగిందని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. లేఆఫ్‌లతో పోలిస్తే భారత్‌లో ఏఐ ఆధారిత నియామకాలు దాదాపు మూడు రెట్లు ఉన్నట్లు నోమురా అధ్యయనంలో తేలింది. 2022 నుంచి 2026 ఆగస్టు మధ్య భారత కంపెనీలు ఏఐ కారణంగా 31,921 లేఆఫ్‌లు (ఝుఎశీటటం) చేపట్టాయి. ఇదే సమయంలో 83,100 ఏఐ ఆధారిత నియామకాలు చేపట్టినట్లు అధ్యయనం వెల్లడించింది. ఏఐ చాట్‌బాట్‌లను వినియోగించడంతో చాలా కంపెనీలు తమ సపోర్ట్ టీమ్స్‌లో కోతలు చేపట్టినట్లు నోమురా తెలిపింది. అయితే, ఏఐ ఆధారిత డిమాండ్‌ను భర్తీ చేసేందుకు ఐటీ సేవల గ్రాడ్యుయేట్ల నియామకాలు పెరిగినట్లు పేర్కొంది. ఏఐ విధానాల వల్ల భారత్, దక్షిణ కొరియా లాంటి దేశాల్లో రెండంచెల కార్మిక మార్కెట్ సృష్టి జరిగిందని ఈ అధ్యయనం తెలిపింది. కృత్రిమ మేధ కారణంగా ఎంట్రీ లెవల్ ఉద్యోగులకు డిమాండ్ తగ్గగా.. వ్యాపార కార్యకలాపాల్లో అనుభవజ్ఞులైన ఉద్యోగులకు అవకాశాలు మెరుగుపడుతున్నాయని పేర్కొంది. గత నాలుగేళ్లలో ఆసియా వ్యాప్తంగా 1.3 లక్షలకు పైగా ఏఐ ఆధారిత నియామకాలు జరిగినట్లు నోమురా వెల్లడించింది. ఇందులో 90శాతం టెక్నాలజీ రంగంలోనే ఉన్నట్లు తెలిపింది. ఇదే సమయంలో ఆసియా కంపెనీలు 60,654 ఉద్యోగులను తొలగించాయని, అందులో 60 శాతం ఆర్థిక సేవల రంగంలోనే అని అధ్యయనం పేర్కొంది. అయితే, ఈ గణాంకాలు కార్మిక శక్తిపై ఉన్న అసమాన ప్రభావాలను కప్పిపుచ్చుతున్నాయని నోమురా హెచ్చరించింది.

# బంగారం ధరలకు మళ్లీ రెక్కలు..
# తలకిందులైన రేట్లు!

బంగారం ధరలు ఈ వారం మళ్లీ పరుగులు పెట్టాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ఏకంగా 7 శాతానికి పైగా లాభపడి, ఎనిమిది నెలల్లోనే అత్యుత్తమ వారపు పనితీరును నమోదు చేసింది. స్పాట్ గోల్డ్ ఔన్సుకు సుమారు 4,336 డాలర్లకు చేరగా, ట్రేడింగ్‌లో 4,350 డాలర్ల సమీపంలో ఏడు వారాల గరిష్ఠాన్ని తాకింది. బలహీనమైన అమెరికా ఉద్యోగాల డేటా, తగ్గుతున్న ముడిచమురు ధరలు, వడ్డీ రేట్లపై మారుతున్న అంచనాలు పసిడి ర్యాలీకి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

**బంగారానికి పెరిగిన డిమాండ్**

అమెరికా జూలై నాన్-ఫార్మ్ పేరోల్స్ అనూహ్యంగా 23 వేల ఉద్యోగాలు తగ్గడం మార్కెట్లను ఆశ్చర్యానికి గురిచేసింది. జూన్ గణాంకాలను కూడా దిగువకు సవరించడంతో అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలు పెరిగాయి. దీంతో ఫెడరల్ రిజర్వ్ సమీప సమావేశంలో వడ్డీ రేట్లను పెంచే అవకాశం తగ్గిందన్న అంచనాలు బలపడ్డాయి. సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు పెరిగినప్పుడు బాండ్లపై రాబడులు, డాలర్ బలహీనపడే అవకాశం ఉండటంతో వడ్డీ ఆదాయం ఇవ్వని బంగారానికి డిమాండ్ పెరుగుతుంది.
మరోవైపు ముడిచమురు ధరలు తగ్గడం కూడా బంగారానికి కలిసొచ్చింది. చమురు ధరలు తగ్గితే ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొంత తగ్గే అవకాశం ఉంటుంది. దీంతో 'హయ్యర్ ఫర్ లాంగర్' వడ్డీ రేట్ల అంచనాలు బలహీనపడతాయి. అదే సమయంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి, సురక్షిత పెట్టుబడుల వైపు



మళ్లుతున్న నిధులు పసిడి ధరలకు అదనపు మద్దతు ఇస్తున్నాయి. సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు కూడా ప్రస్తుత ర్యాలీలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం 2026 రెండో త్రైమాసికంలో సెంట్రల్ బ్యాంకులు 288.9 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. ఏడాది ప్రాతిపదికన ఇది 62 శాతం పెరుగుదల. దక్షిణ కొరియా సెంట్రల్ బ్యాంక్ కూడా 13 ఏళ్ల విరామం తర్వాత తిరిగి బంగారం కొనుగోలు చేయడం అధికారిక రంగంలో పసిడిపై ఆసక్తి ఇంకా బలంగానే ఉందన్న సంకేతాలను ఇస్తోంది.

**పెరిగింది రూ.8వేలు పైనే..**

ఇక హైదరాబాద్ రిటైల్ మార్కెట్‌ను పరిశీలిస్తే.. ఆగస్టు 8న 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,52,350గా ఉంది. 22 క్యారెట్ల ధర రూ.1,39,650గా నమోదైంది. వారం ప్రారంభంలో అంటే ఆగస్టు 1న 24 క్యారెట్ల ధర రూ.1,44,220, 22 క్యారెట్ల ధర రూ.1,32,200గా ఉండగా.. వారం రోజుల్లో 24 క్యారెట్లపై రూ.8,130, 22 క్యారెట్లపై రూ.7,450 పెరిగింది.

**మరో భారీ బుల్‌రన్ అవుతుందా?**

అయితే ఈ ర్యాలీని నేరుగా మరో భారీ బుల్‌రన్‌గా నిర్ధారించడం తొందరపాటు అవుతుందని విశ్లేషకుల అంచనా. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వృద్ధి బలంగా కొనసాగడం, అమెరికా బాండ్ ఈల్డ్స్ పెరగడం, మార్కెట్లలో రిస్క్ అప్పటైట్ తిరిగి రావడం వంటి అంశాలు బంగారంపై ఒత్తిడి తీసుకురావచ్చు. అలాగే ధరలు ఇప్పటికే అధిక స్థాయిలో ఉండటంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగితే స్వల్పకాలంలో తీవ్ర హెచ్చుతగ్గులు కనిపించే అవకాశం ఉంది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ కూడా ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం కొంతకాలం పరిమిత శ్రేణిలో కదలవచ్చని పేర్కొంది. అదే సమయంలో ఆర్థిక మందగమనం, కొత్త భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు లేదా ధరలు తగ్గినప్పుడు కొనుగోళ్లు పెరగడం వంటి అంశాలు కలిసి వస్తే బంగారం మళ్లీ 4,500 డాలర్ల స్థాయిని దాటే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. అంటే ప్రస్తుత ర్యాలీకి దీర్ఘకాలిక బలం ఉన్నప్పటికీ, మధ్యలో ధరల కరెక్షన్, లాభాల స్వీకరణ వంటి పరిణామాలు తప్పక చూడాల్సి ఉంటుంది.

## పోకో ఎం8 పవర్ ఫోన్ విడుదల..
## మీడియం బడ్జెట్‌లో పవర్‌ఫుల్ బ్యాటరీ, అమోలెడ్ డిస్‌ప్లే

చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ పోకో నుంచి తాజాగా మీడియ బడ్జెట్‌లో 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదలైంది. పోకో ఎం8 పవర్ పేరుతో ఈ నెల 3న ఈ ఫోన్ విడుదలైంది. ఆగస్టు 7నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో సేల్‌కు అందుబాటులో ఉంది. పవర్‌ఫుల్ బ్యాటరీ, అమోలెడ్ డిస్‌ప్లే వంటి ఫీచర్లున్నాయి. బ్లాక్, గ్రీన్, బ్లేజ్ ఆరెంజ్ కలర్స్‌లో లభ్యం. కీలక ఫీచర్లివి. 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, 1,800 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 4 జనరేషన్ 4 ప్రాసెసర్, యూఎఫ్ఎస్ 2.2, 8,000 ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ సెల్ బ్యాటరీ, 45 వాట్స్ వైర్డ్ ఛార్జింగ్, 22.5 వాట్స్ రివర్స్ ఛార్జింగ్, ఆండ్రాయిడ్ 16 ఓఎస్ బేస్డ్ హైపర్ ఓఎస్3, నాలుగేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్లపాటు సెక్యూరిటీ అప్‌డేట్స్, ప్లాస్టిక్ ఫ్రేమ్ బ్యాక్ కవర్, ఐపీ 65 రేటింగ్, 8.4 ఎంఎం థిక్‌నెస్, 225 గ్రామ్స్ బరువు, 50 ఎంపీ రేర్ కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, ఫుల్ హెచ్‌డీ వీడియో రికార్డింగ్, 6జీబీం128 జీబీ (ధర రూ.24,999), 8జీబీం128 జీబీ (ధర రూ.27,999). డిస్కౌంట్, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు వర్తిస్తాయి.




# క్రికెటర్ల గాయాలపై బీసీసీఐ గరంగరం
## బెంగళూరులో నేడు అత్యవసర సమీక్ష..!

ఇటీవల భారత క్రికెటర్లు తరచూ గాయాల బారిన పడడం.. సిరీస్ మధ్యలోనే స్క్వాడ్ నుంచి వైదొలగడం చూస్తున్నాం. ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్‌లు చివరకు శ్రీలంక పర్యటన మొత్తానికి దూరమవ్వడం పట్ల బీసీసీఐ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అసలు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఏం జరుగుతోంది? ఆటగాళ్లు ఎందుకు త్వరగా కోలుకోవడం లేదు? అనే అంశంపై అత్యవసర సమీక్షకు సిద్ధమవుతోంది బీసీసీఐ. విదేశీ పర్యటనల్లో భారత ఆటగాళ్లు ఈమధ్య తరచూ గాయపడుతున్నారు. ఫలితంగా.. కొత్త కాంబినేషన్లు ప్రయత్నించడం, అవి బెడిసికొట్టి జట్టు విజయావకాశాల్ని దెబ్బతీయడం మామూలైపోయింది. పునరావాసంలో ఉండి.. ఫిట్‌గా తిరిగి వస్తారనుకుంటే.. బరువెక్కి కొందరు, గాయాలు నయమవ్వక కొందరు కీలక సిరీస్‌లకు దూరమవుతున్నారు. శ్రీలంక పర్యటనకు బుమ్రాతో పాటు సాయి సుదర్శన్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి అత్యవసర సమీక్ష చేయనుంది. దాంతో, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా హుటా హుటిన శనివారమే బెంగళూరుకు బయల్దేరాడు. అక్కడ సీఓఈ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్‌తో ఆదివారం అతడు రిహాబిలిటేషన్ తీరుతెన్నులు పరిశీలించి.. అసలేం జరుగుతుందో తెలుసుకోనున్నాడు.

**గాయపడింది వీరే..**

జాతీయ సీనయర్ జట్టుతో పాటు జూనియర్ స్థాయిలో ఆడే క్రికెటర్లు ఎవరైనా గాయపడితే.. వారిని బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు పంపుతుంది బీసీసీఐ. అక్కడ




వైద్యబృందం, ఫిట్‌నెస్ నిపుణుల పర్యవేక్షణలో వీరు మెరుగవుతారు. అయితే.. ఇటీవల కాలంలో పరిస్థితి మాత్రం ఆందోలన కలిగిస్తోంది. ఎందుకంటే ఇప్పటికే ఆరుగురికి పైగా సీనియర్ ఆటగాళ్లు సీఈఓలో కోలుకుంటున్నారు. హార్దిక్ పాండ్యా(క్వాడ్రిసెప్స్ గాయం), బుమ్రా(మోకాలి వాపు), సాయి సుదర్శన్(కుడి బొటన వేలికి గాయం), హర్షిత్ రాణా( తొడకండరాల గాయం), నితీశ్ రెడ్డి(తొడ కండరాల గాయం), వాషింగ్టన్ సుందర్(క్వాడ్రిసెప్స్ గాయం), రంజీ ట్రోఫీ సమయంలో ఆకాశ్ దీప్(వెన్ను కింది భాగంలో ఎముకలు విరగడం).. ఇలా గాయాల చిట్టా పెద్దదే. అందుకని.. సీఓఈలో ఆటగాళ్లపై ఎలాంటి శ్రద్ధ పెడుతున్నారు? ఎలాంటి శిక్షణ ఇస్తున్నారు? అనే విషయాల గురించి లక్ష్మణ్‌తో ఆగస్టు 9, ఆదివారం బీసీసీఐ సెక్రటరీ సైకియా సుదీర్ఘంగా చర్చించనున్నాడు.

### అభిమానులకు గుడ్‌న్యూస్.. టికెట్ లేకుండానే టీమిండియా మ్యాచ్ చూసేయొచ్చు..!

క్రికెట్ అభిమానులకు శ్రీలంక క్రికెట్ తీపికబురు చెప్పింది. స్వదేశంలో భారత జట్టుతో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌ను టికెట్ లేకున్నా స్టేడియానికి వెళ్లి ఉచితంగా వీక్షించే అవకాశం కల్పించింది. ఆగస్టు 15 నుంచి సిరీస్ మొదలుకానున్నందున యువతరానికి క్రికెట్‌పై ఇష్టాన్ని, టెస్టులపై ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో శ్రీలంక క్రికెట్ ఈ నిర్ణయం తీసుకుంది. టెస్టుకు ఆదరణ తగ్గుతున్న వేళ టికెట్ ఫ్రీ ఎంట్రీ నిర్ణయంతో స్టేడియం నిండుతుందని ఎస్ఎల్‌సీ భావిస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-26లో కీలకమైన సిరీస్ ఆడుతున్నాయి భారత్, శ్రీలంక. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో వరసగా ఐదు, ఆరు స్థానాల్లో నిలిచిన రెండు జట్లు విజయంతో ముందంజ వేయాలనే కసితో ఉన్నాయి. ఈ నేపథ్యంలో లంక పర్యటనకు వెళ్లింది టీమిండియా. వరల్డ్



క్లాస్ బ్యాటర్లతో నిండిన భారత జట్టుతో మ్యాచ్‌ను చూసేందుకు అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇంకేముంది శ్రీలంక క్రికెట్‌కు టికెట్ల అమ్మకాలతో భారీ ఆదాయం వస్తుందనుకున్నారంతా. కానీ, లంక బోర్డు మాత్రం ఫ్యాన్స్ స్టేడియానికి రండి. ఉచితంగా మ్యాచ్ చూడండి అని ప్రకటించింది. క్రికెట్‌ను ఇష్టపడే వారిని తమ కుటుంబసభ్యులతో కలిసి స్టేడియానికి వచ్చి మ్యాచ్ వీక్షేందుకు వీలుగా ఈ ఫ్రీ ఆఫర్ ఇచ్చింది. అంతేకాదు గాలే, కొలంబో స్టేడియంలో ఏ గేటు నుంచి టికెట్ లేని వారిని అనుమతించనున్నారు అనేది కూడా స్పష్టం చేసింది. గేటు నంబర్ 3, 4, 5, 7 నుంచి ఉచితంగా మ్యాచ్ చూసేందుకు వచ్చిన వారిని సిబ్బంది లోపలికి పంపించనున్నారు. టీ20ల రాకతో టెస్టులు చూసేవారి సంఖ్య క్రమేపీ తగ్గుతున్న నేపథ్యంలో తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు శ్రీలంక క్రికెట్ వెల్లడించింది. మూడు రోజుల వామప్ మ్యాచ్ అనంతరం ఆగస్టు 15న గాలే స్టేడియంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత్, శ్రీలంక మధ్య తొలి మ్యాచ్ జరుగనుంది.

## స్పోర్ట్స్

### పడిక్కల్ భారీ శతకం..
#### జడ్డూ, సుతార్ జోరుతో కుదేలైన లంక బౌలర్లు..!




శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు సన్నాహక మ్యాచ్‌లో భారత జట్టు ఆదిలో తడబడినా చివరకు నిలబడింది. మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా దేవ్‌దత్ పడిక్కల్(142 నాటౌట్ ) భారీ శతకంతో రెచ్చిపోయాడు. కేఎల్ రాహుల్(41), రవీంద్ర జడేజా(63 రిటైర్డ్ హర్ట్)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన పడిక్కల్.. ఆఖరి ఓవర్ వరకూ క్రీజునంటుకుపోయాడు. మానవ్ సుతార్(41) సైతం గొప్పగా ఆడడంతో టీమిండియాను ఆలౌట్ చేయాలనుకున్న లంక బౌలర్ల ఆశలు ఆవిరయ్యాయి.ల వామప్ మ్యాచ్‌లో భారత బ్యాటర్ దేవ్‌దత్ పడిక్కల్((142 నాటౌట్) శతకంతో భారీ స్కోరందించాడు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(0) డకౌటైన తర్వాత క్రీజులోకి వచ్చిన పడిక్కల్ మూడో స్థానంలో నేను ఆడగలను అని చాటుకుంటూ శతకంతో చెలరేగాడు. కేఎల్ రాహుల్(40), రవీంద్ర జడేజా(63 రిటైర్డ్ హర్ట్)లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పిన ఈ కుర్రాడు లంక బౌలర్లను విసిగించాడు.

**పంత్, జురెల్ ఫ్లాప్**

యశస్వీ వికెట్ అనంతరం రాహుల్, పడిక్కల్ దూకుడుగా ఆడారు. అర్ధ శతక భాగస్వామ్యంతో లంక బౌలర్ల సహనాన్ని పరీక్షించిన ఈ ద్వయాన్ని కేశర నువాంత(1-40) విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన రిషభ్ పంత్(2), ధ్రువ్ జురెల్(1) లు విఫలమైన చోట క్రీజునంటుకున్న పడిక్కల్ ఒత్తిడికి లోనవ్వకుండా స్కోర్ బోర్డును నడిపించాడు. ఆఖర్లో మానవ్ సుతార్(41) సైతం రాణించగా భారత్ స్కోర్ దాటింది. అనంతరం గుర్నూర్ బ్రార్(36 నాటౌట్) జతగా లంక ఎక్స్ఐ బౌలర్లను కాచుకున్న పడిక్కల్ అజేయంగా నిలిచాడు. దాంతో, రెండో రోజు ఆట ముగిసే సరికి టీమిండియా 6 వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంకా 6 రన్స్ వెనకబడి ఉందంతే. మొదట బ్యాటింగ్ చేసిన లంక 363-8 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. ఆదివారం ఆఖరి రోజు కావడంతో వామప్ మ్యాచ్ డ్రాగా ముగియడం ఖాయం.



# ఆసుపత్రి పాలైన అవికా గోర్

### 104 డిగ్రీల జ్వరంలోనూ షూటింగ్ చేసిన 'చిన్నారి పెళ్లికూతురు'

టెలివిజన్ ప్రేక్షకులను ఎంతగానో అలరించిన 'బాలికా వధు' (చిన్నారి పెళ్లికూతురు) ఫేమ్ అవికా గోర్ ప్రస్తుతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆమె ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అవికా గోర్ భర్త మిలింద్ చంద్వానీ సోషల్ మీడియా వేదికగా ఆమె ఆరోగ్య పరిస్థితిని వెల్లడించారు. గత ఐదు రోజులుగా ఆమె ఏకంగా 104 డిగ్రీల జ్వరంతో బాధపడుతున్నప్పటికీ, షూటింగ్‌కు ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో తన వృత్తిపై ఉన్న అంకితభావాన్ని చాటుకున్నారు. నిర్మాతలకు నష్టం జరగకూడదనే ఆలోచనతో ఆమె తీవ్ర అనారోగ్యంలోనూ షూటింగ్‌లలో పాల్గొనడమే కాకుండా, ఒక యాడ్ షూట్ కోసం ఢిల్లీకి కూడా ప్రయాణించారు. అయితే నీరసం మరియు జ్వరం మరింత పెరగడంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఆమె నటించిన సరికొత్త హిందీ మ్యూజిక్ ఆల్బమ్ 'బుఖార్' (జ్వరం) విడుదలైన రోజే ఆమె నిజంగానే జ్వరంతో ఆసుపత్రిపాలవడం గమనార్హం. ఆసుపత్రి మంచంపై నుంచే తన పాట విడుదలైన విషయాన్ని అభిమానులతో పంచుకున్న ఆమె, తన ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గుతోందని, డెంగ్యూ ప్రభావం చాలా తీవ్రంగా ఉందని పేర్కొంటూ విక్టరీ సింబల్ చూపించారు. బాలనటిగా కెరీర్ ప్రారంభించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అవికా గోర్ త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.



# కొరియన్ కనకరాజు'.. ఫస్ట్‌డే కలెక్షన్స్ ఎంతంటే..

చాలా రోజుల తర్వాత మెగాహీరో వరుణ్ తేజ్ డీసెంట్ హిట్ కొట్టాడు. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. నిన్న(ఆగస్ట్ 7) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి..తొలి రోజు మిశ్రమ స్పందన లభించింది. కథగా చూస్తే ఈ హారర్ కామెడీ రొటీన్ అయినప్పటికీ.. కామెడీ సీన్లు వర్కౌట్ అయ్యాయని పలు వెబ్‌సైట్లు తమ రివ్యూల్లో పేర్కొన్నాయి. అయితే టాక్‌తో సంబంధం లేకుండా తొలి రోజు ఈ చిత్రం భారీ వసూళ్లనే సాధించింది. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ. 10.20 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మధ్యకాలంలో వరుణ్ నటించిన చిత్రాలేవి ఫస్ట్‌డే ఈ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేదనే చెప్పాలి. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రితికా నాయర్ హీరోయిన్‌గా నటించింది. సత్య, సునీల్ ఇతర కీలక పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.

# రవితేజ 'ఇరుముడి' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్..

## భీమవరంలో గ్రాండ్‌గా రిలీజ్!




మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమాపై బజ్ క్రియేట్ చేసిన మేకర్స్.. ఇప్పుడు అతిపెద్ద ప్రమోషనల్ అప్‌డేట్‌కు సిద్ధమయ్యారు. అదే 'ఇరుముడి' థియేట్రికల్ ట్రైలర్. తాజా సమాచారం ప్రకారం ఆగస్టు 12న 'ఇరుముడి' ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్‌కు కేవలం కొద్ది రోజుల ముందు ఆగస్టు 12న ట్రైలర్‌ను విడుదల చేయడం ద్వారా ప్రమోషన్స్‌ను మరింత వేగవంతం చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# నాని--సుజీత్ 'బ్లడీ రోమియో'లో హీరోయిన్‌గా లెనిన్ బ్యూటీ



### మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్?

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సెన్సేషనల్ డైరెక్టర్ సుజీత్‌తో కలిసి ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించనున్నారు. ఇప్పటికే 'ఓజీ'తో తన మార్క్ చూపించిన సుజీత్ దర్శకత్వంలో నాని హీరోగా నటిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు 'బ్లడీ రోమియో' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిహారిక ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించనుంది. ఇప్పటివరకు ఈ సినిమాలో నాని సరసన ఎవరు హీరోయిన్‌గా నటించనున్నారనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేను ఈ ప్రాజెక్ట్ కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. దర్శకుడు సుజీత్, నిర్మాతలు ఇప్పటికే భాగ్యశ్రీతో చర్చలు జరిపినట్లు, కథతో పాటు తన పాత్ర నచ్చడంతో ఆమె కూడా ఈ సినిమాకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు ఫిలింనగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన భాగ్యశ్రీ బోర్సే.. మాస్ మహారాజా రవితేజ సరసన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే తన స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్', రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలుకా' వంటి చిత్రాల్లో నటించి తన పరిధిని పెంచుకున్నారు. ఇక అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' సినిమాతో భాగ్యశ్రీ బోర్సేకు మరింత క్రేజ్ వచ్చింది. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో పాటు, సినిమా విజయం ఆమెకు వరుస అవకాశాలు తెచ్చిపెడుతోంది. ఒకవైపు వరుస విజయాలతో నాని మంచి ఫామ్‌లో ఉండగా.. మరోవైపు 'ఓజీ'తో సుజీత్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఇద్దరి కలయికలో 'బ్లడీ రోమియో' తెరకెక్కనుండటంతో సినిమాపై ఇప్పటి నుంచే ఆసక్తి నెలకొంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారన్న వార్త నిజమైతే నాని--భాగ్యశ్రీ జోడీకి ఇదొక కొత్త కాంబినేషన్ కానుంది.

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharerekhadaily@gmail.com